

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 129 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 15 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



## నా రిమోట్ కంట్రోల్ ప్రజలే

- 'నేను శివభక్తుణ్ని.. ఆ విషాన్ని నేను హరించేస్తా'
- 'నేను ఇలా మాట్లాడితే మోదీ మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది
- నన్ను ఎంత దూషించినా పట్టించుకోను. ఎందుకంటే నేను శివుని భక్తుడిని
- దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు.
- నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను.
- కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టింది
- ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడింది
- పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టింది

# హైకమాండ్‌దే నిర్ణయం

- అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై సీఎం సమీక్ష
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి
- పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి
- నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి
- కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమీక్ష చేపట్టారు. ఆదివారం (సెప్టెంబర్ 14వ తేదీ) జూబ్లీహిల్స్ ఎన్నికపై పలువురు కాంగ్రెస్ నేతలతో చర్చిస్తున్నారు. దీనికి పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ మంతరులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్‌లతో సర్వే ఏజెన్సీల నుంచి పలువురు హాజరయ్యారు. ఈ నెలాఖరులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పనులు , అభ్యర్థి ఎంపిక పై మంత్రులతో సీఎం చర్చిస్తున్నారు. జూబ్లీహిల్స్ రేసులో నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, అంజన్ కుమార్ యాదవ్‌లు పోటీలు ఉన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సీక్రెట్ సర్వే రిపోర్ట్‌ను సీఎంకు అందజేశారు పీసీసీ చీఫ్ దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి. పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి.కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది. - మిగతా3లో

## వ్యూహం మారింది..
# గేరు మార్చింది

- వారి విషయంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్..
- ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కారు పార్టీ గేర్ మారుస్తోంది
- ఇప్పటికే అసెంబ్లీలో.. సుప్రీంకోర్టులో పోరాటం చేస్తోన్న బీఆర్ఎస్..
- ఇప్పుడు ప్లాన్-సితో ప్రజల్లోనూ తేల్చుకునేందుకు సిద్ధమైంది
- అనర్హత ఎమ్మెల్యేల విషయంలో వ్యూహం మార్చి..
- వాళ్ల వాళ్ల నియోజకవర్గ్లోనే సభలు స్టార్ట్ చేయడం ఆసక్తి రేపుతోంది.




హైదరాబాద్

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను వదిలిపెట్టేదే లేదంటోంది బీఆర్ఎస్. అన్ని వైపుల నుంచి ఒత్తిడి తెచ్చి.. కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇప్పటివరకు అసెంబ్లీ వేదికగా కొట్లాడడం.. సుప్రీంకోర్టులో న్యాయం పోరాటం చేయడం ద్వారా ప్లాన్-ఏ, ప్లాన్-బిని అమలు చేసింది. ఇప్పుడు.. నీ ఇంటికొస్తా.. నీ నట్టింటికొస్తా అన్నట్లు.. ప్లాన్-సితో.. ఏకంగా ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనే తాడోపేడో తేల్చుకునేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే.. ముందుగా.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల గడ్డ నుంచి గర్జన స్టార్ట్ చేసింది. గద్వాల గర్జన సభకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కృష్ణమోహన్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. పార్టీ మార్పుపై గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలను - మిగతా3లో




## నేటి నుంచి తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు బంద్

- ఫీజు రీయయింబర్స్‌మెంట్ బకాయిల నిలిపివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అసోసియేషన్..
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల
- నేటి నుంచి విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపు


హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో నేటి(సోమవారం, సెప్టెంబర్ 15వ తేదీ) నుంచి ఉన్నత విద్యాసంస్థలను బంద్ చేస్తున్నట్లు రాష్ట్ర హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్ అసోసియేషన్ వెల్లడించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. నేటి నుంచి విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపునిచ్చింది. డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, - మిగతా3లో



## నా మేధస్సు.. విలువ నెలకు
# రూ.200 కోట్లు..

- నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు
- తన ఆలోచనలు రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తప్ప.. జేబులు నింపుకోనేందుకు కాదు
- 'నేను డబ్బు కోసం ఇలా చేస్తున్నానని మీరు అనుకుంటున్నారా?
- నిజాయతీతో ఎలా సంపాదించాలో నాకు తెలుసు.
- నాకూ ఓ కుటుంబం, ఇల్లు ఉంది
- నేను సాధువును కాదు.. రాజకీయ నాయకుడిని.



## అస్సాంలో భూకంపం..
## 5.8 తీవ్రతతో ప్రకంపనలు

- భూకంప తీవ్రతకు పలు ఇళ్ల స్వల్పంగా ఊగినట్లు సమాచారం.
- ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అస్సాం అధికారులు వెల్లడి
- మేఘాలయ, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ప్రకంపనలు

# ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రమే నిర్వహిస్తోంది



- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారు
- రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు
- ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు

సికింద్రాబాద్

హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రం నిర్వహిస్తోందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు.. అప్పటి ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర భాజపా నేతలు**

కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఈనెల 17న ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు హాజరుకానున్నారు.

# నా రిమోట్ కంట్రోల్ ప్రజలే



**దిస్పూర్:** తనపై,తన తల్లి హీరాబెన్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను శివభక్తుణ్ని.. కాంగ్రెస్ విమర్శల విషాన్ని హరించేస్తా'అని స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ అసోంలో దరంగ్ జిల్లాలో ఆదివారం వేలకోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'నేను ఇలా మాట్లాడితే మోదీ మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది. నన్ను ఎంత దూషించినా పట్టించుకోను. ఎందుకంటే నేను శివుని భక్తుడిని.. విమర్శల విషాన్ని హరించేస్తా. గాయకుడు భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడం మంచి నిర్ణయమా కాదా? కానీ ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీ అవమానించింది' అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు. దీనికి ముందు దరంగ్ జిల్లాలోని మంగల్‌డోయ్‌లో రూ.6,300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దరంగ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణంతో పాటు, నర్సింగ్ కాలేజీ, జీఎన్ఎమ్ పాఠశాలను ప్రారంభించారు.

**నా రిమోట్ కంట్రోల్ వాళ్లే**

కానీ దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు. నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను. అందుకే వాళ్లే నా యజమానులు, నా దేవతలు, నా రిమోట్ కంట్రోల్. నాకు వేరే రిమోట్ కంట్రోల్ లేదు' అని స్పష్టం చేశారు.

**చర్చకు దారితీసిన మోదీ రిమోట్ కంట్రోల్ వ్యాఖ్యలు ?**

అయితే, అస్సాం సభలో ప్రధాని మోదీ మరోసారి'రిమోట్ కంట్రోల్' వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను అప్పటి యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ రిమోట్ కంట్రోల్ చేశారని మోదీ ఆరోపించారు. అలాగే, ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గాంధీ కుటుంబం రిమోట్ కంట్రోల్‌లో ఉన్నారని కూడా విమర్శించారు.

2019లో ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రముఖ అస్సామీ సంగీత కళాకారుడు భూపెన్ హజారికాకు భారతరత్న అవార్డ్‌తో సత్కరించింది. ఆ అవార్డుపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు గుప్పించారు. మోదీ గాయకులకు, నర్తకులకు అవార్డు ఇస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగడంతో ఖర్గే క్షమాపణలు చెప్పారు. ఖర్గే.. భూపెన్ హాజారికాను ఉద్దేశిస్తూ చేసిన విమర్శలను రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మ తనతో ప్రస్తావించినట్లు మోదీ తాజాగా సభలో గుర్తు చేశారు.

**దేశ వ్యతిరేక శక్తులను కాంగ్రెస్ రక్షిస్తోంది..: మోదీ**

'1962లో చైనాతో యుద్ధం తర్వాత అప్పుడు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఈశాన్య ప్రాంత ప్రజలకు చేసిన గాయాలు నేటికీ మానిపోలేదు. ప్రస్తుత తరం కాంగ్రెస్ ఆ గాయాలపై ఇప్పటికీ ఉప్పు చల్లుతుంది' అని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడిందన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టిందన్నారు. కానీ, హస్తం పార్టీ మాత్రం మన సైన్యానికి కాకుండా దాయాది దేశంలోని సైన్యానికి మద్దతిస్తోందన్నారు. పాక్ అబద్ధాలు కాంగ్రెస్ అజెండాలుగా మారుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆక్రమణదారులకు, దేశ వ్యతిరేకులకు ఆ పార్టీ రక్షణ కవచంగా మారిందంటూ.. వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

**అవును.. ఖర్గే అనుచితంగా మాట్లాడారు**

అవును. భారత ప్రభుత్వం ఈ దేశపు ముద్దుబిడ్డ అస్సాం గర్వకారణం భూపేన్ హజారికాను భారతరత్నతో సత్కరించిన రోజున కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అనుచిత వ్యాఖ్యలు చేశారు. మోదీ ఈ అవార్డును 'గాయకులు, నృత్యకారులకు'ఇచ్చారని అన్నారంటూ అస్సాం సభలో మోదీ గుర్తు చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో.. బీజేపీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి చర్చించారు. ఇటీవల రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రలో మోదీని, మోదీ తల్లిని కొందరు దూషించినట్లుగా ఓ వీడియోను విడుదల చేసింది. ఆ సమయంలో ఆ వీడియోపై ..మోదీ స్పందిస్తూ.. కాంగ్రెస్ తన తల్లి హీరాబెన్‌ను రాజకీయాల్లోకి లాగడం సరైందికాదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా బీహార్ కాంగ్రెస్ విభాగం సోషల్ మీడియాలో ఓ ఏఐ వీడియోను పోస్టు చేసింది. ఆ వీడియోను మోదీ, తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి ఉండటం తీవ్ర దుమారం రేగింది. కాంగ్రెస్ తనని వ్యక్తిగత హననం చేయడంపై ఇవాళ అస్సాంలో మోదీ స్పందించారు.

### భోపాల్ '90 డిగ్రీల' వంతెనకు పోటీగా

# నాగపూర్ 'బాల్కనీ ఫ్లైఓవర్'





నాగ్‌పూర్:మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో 90 డిగ్రీల మలుపుతో నిర్మించిన వింతైన ఫ్లైఓవర్ వార్తల్లో నిలిచింది. దీనిపై వెళ్లే వాహనదారులు తికమకపడటం ఖాయం అనిపించేలా దానిని నిర్మించారు. ఇప్పుడు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోనూ ఇలాంటి అద్భుతాన్నే నిర్మించారు. ఈ తాజా ఇంజినీరింగ్ పరిజ్ఞానం ఇప్పుడు అందరి దృష్టిని అలరిస్తోంది. నాగ్‌పూర్‌లో నిర్మాణంలో ఉన్న ఈ ఫ్లైఓవర్ అశోక్ చౌక్ సమీపంలోని ఒక ఇంటి బాల్కనీ భాగం గుండా వెళ్లడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్థానికులు దీనిని ఎనిమిదవ అద్భుతం అని అంటున్నారు. భారత జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఏఐ), నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లు ఒక ఇంటి బాల్కనీ గుండా ఈ నిర్మాణం చేపట్టేముందు ఎందుకు దీనిని గమనించేలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ బాల్కనీ ఫ్లైఓవర్ గురించి ఇంటి యజమాని ప్రవీణ్ పాత్రే, అతని కుమార్తె సృష్టితో పాటు సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే మోహన్ మేట్‌లు మీడియాతో మాట్లాడారు.పాత్రే, అతని కుమార్తె తెలిపిన వివరాల ప్రకారం.. వారి కుటుంబం ఆరు తరాలుగా ఆ ఇంట్లో నివసిస్తోంది. ఈ ఆస్తి దాదాపు 150 సంవత్సరాల నాటిది. ఈ ఇంటిని 25 సంవత్సరాల క్రితం పునరుద్ధరించారు. కాగా ఫ్లైఓవర్ తమ బాల్కనీని ఆనుకంటూ వెళ్లడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, భద్రతా ప్రమాదాల గురించి ఆందోళన చెందడం లేదని వారు అన్నారు. అయితే ఈ ఇంటి ప్లాన్‌కు ఆమోదం ఉందా? అని అడిగినప్పుడు వారు తప్పించుకునే సమాధానం ఇచ్చారు. 9.2 కిలోమీటర్ల మేర ఈ ఫ్లైఓవర్‌ను ఎన్‌హెచ్ఏఐ పర్యవేక్షణలో రూ. 998 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ వివాదంపై అధికారులు మాట్లాడుతూ దీనిపై ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్‌కు తెలియజేశామన్నారు.ఈ అనధికార నిర్మాణాన్ని కూల్చివేయడం నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత అని అన్నారు. కాగా సౌత్ నాగ్‌పూర్ ఎమ్మెల్యే మోహన్ మేట్ మాట్లాడుతూ ఈ ఫ్లైఓవర్ విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం ఆశ్చర్యపరిచిందన్నారు. దీనికి కారకులైనవారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం బాల్కనీకి చేరుకునే ముందుగానే సంబంధింత అధికారులు నోటీసు జారీ చేసి, నిర్మాణాన్ని తొలగించి ఉండాల్సిందని ఆయన అన్నారు.

# అమెరికాకు షాకిచ్చిన చైనా..

# చర్చల వేళ రెండు దర్యాప్తులు మొదలు..!

ఇంటర్నెట్‌డెస్క్: ఎప్పుడూ చైనాపై ఏదో ఒక దర్యాప్తు మొదలుపెట్టామని అమెరికా చెప్పడం సర్వ సాధారణంగా చూస్తుంటాం. కానీ, ఈ సారి సీను రివర్స్ అయింది. వాషింగ్టన్ రెండు అంశాల్లో తప్పుడు విధానాలు అవలంభిస్తోందంటూ.. బీజింగ్ రెండు దర్యాప్తులు మొదలుపెట్టింది. అది కూడా స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో రెండు దేశాల మధ్య చర్చలు మొదలుకానున్న వేళ కావడం గమనార్హం. ఈ సమావేశంలో జాతీయ భద్రత, టిక్‌టాక్ సోషల్ మీడియా యాజమాన్య హక్కుల వంటివి చర్చకు రానున్నాయి. అమెరికా సెమీకండెక్టర్లను లక్ష్యంగా చేసుకొని చైనా ఈ దర్యాప్తులు చేపట్టింది. కొన్ని ఐసీ చిప్స్‌లో అమెరికాపై యాంటీ డంపింగ్ ఇన్వెస్టిగేషన్‌ను మొదలుపెట్టింది. వీటిని అమెరికాలోని టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఆన్ చిప్స్ సంస్థలు తయారు చేస్తుంటాయి. చైనా లో తయారైన సెమీకండెక్టర్లపై వివక్ష చూపుతోందంటూ మరో దర్యాప్తును చేపట్టింది. ఆదివారం మాడ్రిడ్‌లో చైనా వైస్‌ప్రీమియర్ లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ భేటీ కానున్నారు. అమెరికా ఎగుమతి నియంత్రణలు, టారిఫ్‌లు వంటి వాటిని ఈ సందర్భంగా చైనా బలంగా ప్రస్తావించే అవకాశం ఉంది. శుక్రవారం అమెరికా ప్రభుత్వం 23 సంస్థలను ఆంక్షల పరిధిలోని జాబితాలో చేర్చడంతో చైనా ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకొంది. వీటిల్లో చైనా చిప్స్ తయారీ సంస్థ ఎస్ఎమ్ఐసీ కూడా ఉంది.




మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు తన గురిని చైనాపై పెట్టారు. నాటో దేశాలన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యన్ పెట్రోలియం కొంటున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా సంకేతం పంపారు. భారీస్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో 100 శాతం కన్నా ఎంతో తక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## నా మేధస్సు.. విలువ నెలకు రూ.200 కోట్లు..



**ఇంటర్నెట్‌డెస్క్:** 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ సురక్షితం కాదంటూ ఇటీవల పెద్దఎత్తున చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. దీని ద్వారా తాను వ్యక్తిగతంగా లబ్ధిపొందానంటూ వస్తోన్న విమర్శలపై కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ఈ సందర్భంగా తన మేధస్సు.. విలువ నెలకు రూ.200 కోట్లని, డబ్బుకు ఎలాంటి లోటు లేదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం నాగ్‌పుర్‌లో అగ్రికోస్ వెల్ఫేర్ సొసైట్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆలోచనలు రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తప్ప.. జేబులు నింపుకొనేందుకు కాదన్నారు. 'నేను డబ్బు కోసం ఇలా చేస్తున్నానని మీరు అనుకుంటున్నారా?.. నిజాయతీతో ఎలా సంపాదించాలో నాకు తెలుసు. నాకూ ఓ కుటుంబం, ఇల్లు ఉంది. నేను సాధువును కాదు.. రాజకీయ నాయకుడిని. రైతుల శ్రేయస్సు కోసం మా ప్రయత్నాలు కొనసాగుతాయి' అని పేర్కొన్నారు. ఇ20 ఇంధనం పాత వాహనాల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందా..? డ్రైవింగ్‌ను దెబ్బతీస్తుందా..? అంటూ గతంలో పలు పోస్టులు నెట్టింట్లో చక్కర్లు కొట్టాయి వాటిపై ఇప్పటికే కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఆ భయాలన్నీ నిరాధారమైనవని పేర్కొంది. ఈ క్రమంలోనే ఇ20 పెట్రోల్ వాడకాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది అక్షయ్ మల్హోత్రా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, న్యాయస్థానం దీన్ని కొట్టేసింది. ముడి చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని, వాహన ఉద్గారాలను తగ్గించడం ఇంధన భద్రత, పర్యావరణ సంరక్షణ వంటి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుందని పేర్కొంది.

## అస్సాంలో భూకంపం.. 5.8 తీవ్రతతో ప్రకంపనలు




**ఇంటర్నెట్ డెస్క్:** అస్సాంలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతగా నమోదైంది. ఉదల్‌గిరి జిల్లాలోని ధెకియజులి ప్రాంతానికి 16 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. 5.కి.మీ లోతులో ఇది సంభవించిందని పేర్కొంది. భూకంప తీవ్రతకు పలు ఇళ్లు స్వల్పంగా ఊగినట్టు సమాచారం. అయితే, ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అస్సాం అధికారులు వెల్లడించారు. మేఘాలయ, మణిపుర్, త్రిపుర రాష్ట్రాల ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, మయన్మార్, చైనాలోనూ భూ ప్రకంపనలు వచ్చినట్లు తెలిసింది. అస్సాంలోని ఇదే ప్రాంతంలో (సోనిత్‌పుర్‌లో) వారం క్రితం 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ప్రధాని మోదీ ప్రస్తుతం అస్సాం పర్యటనలోనే ఉన్న విషయం తెలిసిందే. అస్సాం మాజీ సీఎం, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ 'ఎక్స్'లో స్పందించారు. రాష్ట్రంలో భారీ భూకంపం సంభవించిందని.. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నానని, ఇదే సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. భూకంప తీవ్రత అధికంగా ఉందని పేర్కొంటూ సోషల్ మీడియాలో స్థానికులు పోస్టులు పెడుతున్నారు. కాంగ్రెస్ నేత భూపెన్ కుమార్ బోరా కూడా తన నివాసంలో ఓ పూలకుండీ కదిలిపోతున్న వీడియోను పోస్టు చేశారు. దీని తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు.

## అర్ధ కుంభమేళా-2027.. పుణ్య స్నానాల తేదీలివే..



**హరిద్వార్ :** అఖిల భారత అఖాడా పరిషత్ హరిద్వార్ అర్ధ కుంభమేళా- 2027కు ప్రతిపాదిత తేదీలను ఆమోదించడంతో ఈ ఉత్సవానికి కౌంట్‌డౌన్ అధికారికంగా ప్రారంభమైంది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం త్వరలో అర్ధ కుంభ క్యాలెండర్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నప్పటికీ, వివిధ అఖాడాలకు చెందిన సాధువులు ఈ ఉత్సవం కోసం తరచూ సమావేశమవుతున్నారు. హరిద్వార్‌లో జరిగే అర్ధ కుంభమేళా- 2027కు సంబంధించిన మూడు ప్రధాన పుణ్య స్నానాల షెడ్యూల్ ను అఖాడా పరిషత్ ఖరారు చేసింది. 2027 మార్చి 6, మార్చి 8, ఏప్రిల్ 14 తేదీలలో ఈ షాహీ స్నానాలు జరగనున్నాయని తెలిపింది. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అర్ధ కుంభమేళా ప్రధానంగా హరిద్వార్, ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లలో జరుగుతుంటుంది.

## ర్యాలీలతో లండన్ ఉద్రిక్తం.. ఆందోళనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు




లండన్ నగరం శనివారం ఉద్రిక్తతలకు వేదికగా మారింది. వేలమంది నగర వీధుల్లోకి వచ్చి తమ నిరసనలను తెలియజేశారు. ఒకవైపు వలసదారులపై వ్యతిరేకతను వ్యక్తంచేస్తూ ఆందోళనలు జరుగగా.. మరోవైపు జాత్యహంకారాన్ని ఖండిస్తూ 'స్టాండప్ టు రేసిజమ్' అనే నినాదంతో మరో ర్యాలీ జరిగింది. ఈ రెండు ర్యాలీల నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు భారీఎత్తున మోహరించారు. అయినప్పటికీ ర్యాలీలు హింసాత్మకంగా మారడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. లండన్ వీధుల్లో వలసదారుల వ్యతిరేక ర్యాలీలో వేలమంది పాల్గొన్నారు. వలసలవల్ల తమ దేశంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నిరసనకారులు తమ డిమాండ్లను గట్టిగా వినిపించడానికి నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నగరంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ తీశారు. కానీ ఈ ర్యాలీలో కొంతమంది నిరసనకారులు హద్దులు దాటడంతో హింసాత్మకంగా మారింది. పోలీసులపై వాటర్ బాటిళ్లు, రాళ్లు రువ్వారు. దాంతో పోలీసులు 26 మందిని అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో నగరంలో మరో నిరసన ర్యాలీ కూడా జరిగింది. స్టాండ్ అప్ టు రేసిజమ్ అనే సంస్థ నాయకత్వంలో జాత్యహంకారానికి వ్యతిరేకంగా 5 వేల మంది ర్యాలీలో పాల్గొన్నారు. సమాజంలో సమానత్వం, ఐక్యతను ప్రోత్సహించాలని నిరసనకారులు కోరారు. వివిధ జాతులు, సంస్కృతుల ప్రజలు ఒకే దేశంలో సామరస్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. శాంతియుతంగా తమ నిరసనను తెలియజేశారు. ప్లకార్డులు, బ్యానర్‌లు పట్టుకుని, నినాదాలు చేస్తూ, జాత్యహంకార వివక్షను ఖండిస్తూ ముందుకు నడిచారు.

# సొంతింటి కళ సాకారం అయ్యే వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం





సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

**మందమర్రి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** సింగరేణి కార్మికులకు సొంతింటి కళ సాకారం అయ్యే వరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల సొంతింటి కళ సాకారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మికుల అభిప్రాయ సేకరణలో భాగంగా ఈనెల 11,12వ తారీకుల్లో నిర్వహించిన బ్యాలెట్ పోలింగ్ పత్రాలను ఆదివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమక్షంలో లెక్కించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ...సిఐటియు ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన అభిప్రాయ సేకరణలో మందమర్రి ఏరియాలో 70 శాతం మంది కార్మికులు పోలింగ్ లో పాల్గొన్నారని తెలిపారు. కార్మికుల అభిప్రాయ సేకరణలో బాగంగా చేపట్టిన పోలింగ్ కు సింగరేణి యాజమాన్యం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినప్పటికీ కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేశారని,వారికి విప్లవాభి వందనాలు తెలిపారు. ఏరియాలో నిర్వహించిన పోలింగ్ లో 2250 మంది కార్మికులు సొంత ఇల్లు కావాలని,133 మంది సింగరేణి క్వార్టర్ కావాలని, ముగ్గురు కార్మికులు మాత్రం రెండు కావాలని ఓటు వేశారని తెలిపారు.ఎన్నికలు కావాలని పట్టుబట్టి కోర్టుకు వెళ్లి ఎన్నికలు పెట్టించిన ఏఐటియుసి ట్రక్చర్ సమావేశాల ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి నేడు ఒక పూట జరగక ముందే సమావేశం బహిష్కరించి వేలాది మంది కార్మికుల ఆశలపై నీళ్లు చల్లారని,ఇది యాజమాన్యం గుర్తింపు సంఘం కలిసి ఆడుతున్న డ్రామా అని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికుల సమస్యలు స్ట్రక్చర్డ్ సమావేశా ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి తీరా ఎన్నికల్లో గెలిచిన తర్వాత యజమాన్య నిర్వహిస్తున్న స్ట్రక్చర్డ్ సమావేశాల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి సమావేశాలను బహిష్కరించడం సిగ్గుచేటనీ ఆయన విమర్శించారు. కార్మికులకు 30 శాతం లాభాల వాట సొంతింటి కల వంటి ప్రధాన డిమాండ్లను స్ట్రక్చర్ సమావేశాల్లో పరిష్కరిస్తామని,ఆశించిన కార్మిక వర్గానికి నిరాశ మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక సంవత్సరం మూసి ఐదు నెలలు పూర్తయినప్పటికీ నేటి వరకు కార్మికులకు లాభాల వాటా ప్రకటించలేదని,మరో 15 రోజుల్లో దసరా పండుగ ఉన్నప్పటికీ గతంలో దసరా సందర్భంగా కార్మికుల లాభాల వాటా ఇచ్చే ఆనవాయితీ ఉండేదని,ఈ స్ట్రక్చర్ సమావేశాల్లో దసరా పండుగకు ముందు కార్మికులకు లాభాల బాట చెల్లింపు రోజును ప్రకటిస్తారని,కార్మికులు ఆశగా ఎదురు చూస్తే వారి ఆశలపై గుర్తింపు సంఘం నీళ్లు చల్లిందని అన్నారు. గుర్తింపు సంఘంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి యాజమాన్యంతో కలిసి నాటకాలు ఆడుతుందని సంఘంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.కార్మికుల సమస్యల పరిష్కారం గుర్తింపు సంఘంతో సాధ్యం కాదని స్పష్టమైందన్నారు.సమస్యల పరిష్కారంపై గుర్తింపు సంఘానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా గతంలో ప్రకటించిన దానికి కట్టుబడి వెంటనే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు.నూతన బొగ్గ గనులు,బొగ్గ బ్లాక్ ల కేటాయింపు కోసం సింగరేణి సంస్థ టెండర్లు వేయాలని చెప్పిన ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలపై స్పందించక పోవడం సరైంది కాదన్నారు. పిలుపునిస్తామన్న గుర్తింపు సంఘం వెంటనే అన్ని కార్మిక సంఘాలతో సమావేశ తారీకుల్ని తెలిపాలన్నారు.టెండర్లు వేయాలని చెప్తున్న ప్రభుత్వం సంస్థకు రావాల్సిన బకాయిల గురించి స్పందించకపోవడం సరైంది కాదన్నారు.మరో 15 రోజుల్లో దసరా పండుగ ఉన్నందున సంస్థ సాధించిన వాస్తవ లాభాలను యాజమాన్యం ప్రకటించి లాభాల వాట వెంటనే చెల్లించాలని సింగల్ ని చెల్లించాల్సిన ప్రభుత్వ బకాయిలు చెల్లించాలని,మారు పేర్లు సవరించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న జిఎం కార్యాలయాల ఎదుట చేపట్టనున్న ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్ నాగరాజు గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి రంజిత్,డివైఎఫ్ఐ నాయకులు దేవదాస్,బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి,వడ్లకొండ ఐలయ్య,సంజీవ్,అన్ని గనుల పిట్ సెక్రటరీలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లిలోని మేధా స్కూల్ సీజ్

**హైదారాబాద్:** సికింద్రాబాద్‌లోని ఓల్డ్ బోయినపల్లిలో డ్రగ్స్ తయారు చేస్తున్న మేధా హైస్కూల్‌పై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ స్కూల్‌ను సీజ్ చేసింది. మేధా స్కూల్ అనుమతులు సైతం రద్దు చేసింది విద్యా శాఖ. ఇక ఆ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులను ఇతర స్కూళ్లలో చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

**అసలు ఏం జరిగిందంటే..!**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలనే మ త్తుమందు తయారీ ఫ్యాక్టరీగా మార్చేశారు. ఉదయం పాఠశాల తరగతులు నిర్వహిస్తూనే గుట్టుచప్పుడు కాకుండా రాత్రివేళల్లో ఆల్ప్రాజోలం అనే మత్తుపదార్థాన్ని తయారు చేస్తున్నారు. స్వయంగా పాఠశాల కరస్పాండెంటే ఈ దందాకు తెరతీయడం గమనార్హం. సికింద్రాబాద్‌లోని ఓల్డ్ బోయినపల్లిలో మేధా హైస్కూల్ కరస్పాండెంట్ మల్లేల జయప్రకాశ్‌గౌడ్ పాఠశాలలోనే ఆల్ప్రాజోలం తయారు చేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) బృందం నిఘా పెట్టింది. శనివారం మధ్యాహ్నం జయప్రకాశ్‌గౌడ్ ఆల్ప్రాజోలంను కస్టమర్లకు విక్రయించేందుకు తీసుకెళ్తుండగా అప్పటికే మాటువేసి ఉన్న ఈగల్ బృందం అతడిని అదుపులోకి తీసుకుంది. అతడి వద్ద నుంచి 3.5 కిలోల ఆల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. పాఠశాలలో తనిఖీ చేయగా.. రెండు గదుల్లో ఆల్ప్రాజోలం తయారీ పరికరాలు గుర్తించారు.

ఈ సోదాల్లో తయారీలో ఉన్న 4.3 కిలోల ఆల్ప్రాజోలం, రూ.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. జయప్రకాశ్‌గౌడ్‌కు సహకరిస్తున్న ఓల్డ్ బోయినపల్లి గంగపుత్ర కాలనీకి చెందిన గౌటె మురళీసాయి, బోయినపల్లి హస్మత్‌పేటకు చెందిన పెంటమోల్ ఉదయ్ సాయిని అరెస్టు చేశారు. పట్టుబడిన ఆల్ప్రాజోలం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. 50 లక్షల వరకు ఉంటుందని తెలిసింది.

ఓల్డ్ బోయినపల్లిలో..

బీటెక్ డిస్‌కంటిన్యూ చేసిన జయప్రకాశ్‌గౌడ్ హైదరాబాద్ ఓల్డ్ బోయినపల్లిలో ఒక భవనాన్ని అద్దెకు తీసుకుని తొమ్మిదేళ్లుగా మేధ హైస్కూల్ నడుపుతున్నాడు. పాఠశాల కరస్పాండెంట్‌గా పనిచేస్తూనే మత్తుపదార్థాల తయారీ దందాకు తెరతీశాడు. వనపర్తి ప్రాంతానికి చెందిన జయప్రకాశ్... మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో కల్లు దుకాణాలకు ఆల్ప్రాజోలం సరఫరా చేయడం ప్రారంభించాడు. ఆల్ప్రాజోలం తయారీ ఫార్ములాను ఒకరి నుంచి నేర్చుకున్న తర్వాత తానే స్వయంగా తయారీ ప్రారంభించాడు. ఇందుకు తాను నడుపుతున్న పాఠశాల అయితే ఎవరికీ అనుమానం రాదన్న ఉద్దేశంతో ఇక్కడే రెండు పెద్ద గదుల్లో ఆల్ప్రాజోలం తయారీ మొదలుపెట్టాడు. అవసరమైన కెమికల్స్. ఇతర పదార్థాలను రాత్రి సమయాల్లో తెచ్చేవాడు. ఉదయం పాఠశాల నడిచే సమయంలో ఆ రెండు గదులకు తాళం వేసి ఉంచేవాడు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా వెళ్లిన తర్వాత ఆల్ప్రాజోలం తయారీ మొదలుపెట్టేవాడు. ఈ విషయం పాఠశాల సిబ్బందికి, ఇతరులకు తెలియకుండా పాఠశాలతో సంబంధం లేని మురళీసాయి, ఉదయ్ సాయిలను తనతోపాటు చేర్చుకున్నాడు. గత ఆరు నెలలుగా ఇక్కడ ఆల్ప్రాజోలం తయారు చేస్తున్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా..? ఈ ఆల్ప్రాజోలంను ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయిస్తున్నారా? అన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



# రైతులకు యూరియా అందజేయాలని బీఆర్ఎస్ రాస్తారోకో

**ఇచ్చోడ :** రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా అందజేయాలని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు రాస్తారొకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి రైతులకు యూరియా ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని ఆరోపించారు. రైతులకు సరిపడ యూరియా అందక రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఎన్ని ఎకరాలు ఉన్న పట్టాకు రెండే యూరియా బస్తాలు ఇస్తున్నారని, యూరియాతో పాటు బలవంతంగా నానో యూరియా బాటిల్ ఇస్తున్నారని ఆరోపించారు. నానో యూరియా బాటిల్ తీసుకుంటేనే యూరియా ఇస్తామని అధికారులు రైతులను సతాయిస్తున్నారని పేర్కొన్నారు. ఎటువంటి షరతులు లేకుండా రైతులకు సరిపడ యూరియా అందజేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా కేసీఆర్ కేటీఆర్ , ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నాయకత్వంలో ఇచ్చోడా మండల కేంద్రం రాస్తారొకో చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, సర్పంచ్ పాండురంగ్, నర్వాడే రమేష్, మహముూద్, గణేష్, ప్రవీణ్ , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .



## నేటి నుంచి తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు బంద్

-మొదటిపేజీ తరువాయి

ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, నర్సింగ్ సహా అన్ని కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చింది. టెన్త్ తర్వాత ఉన్న అన్ని కళాశాలల విద్యార్థుల తరగతులకు రావొద్దని పేర్కొంది. అదే సమయంలో రేపటి నుంచి జరగాల్సిన పరీక్షలను సైతం నిలిపివేస్తున్నట్లు తెలిపింది. దీనిలో భాగంగా పరీక్షలను వాయిదా వేయాలని వర్సిటీలను కోరినట్లు తెలిపింది. విద్యార్థులు రేపటి నుంచి కళాశాలకు రావొద్దని, వాటికి తాళాలు వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఫీజు రీయయింబర్స్‌మెంట్ బకాయిల నిలిపివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అసోసియేషన్.. 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయనుంది. 20 రోజుల క్రితమే కాలేజీల బంద్‌పై సీఎస్‌కు నోటీస్ ఇచ్చామని, కనీసం 21లోగా రూ. 1800 కోట్ల బకాయిలు చెల్లించాలని పేర్కొంది. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, అక్టోబర్ 31వ తేదీ నాటికి రెండో విడత బకాయిలు చెల్లించాలని ప్రధానంగా డిమాండ్ చేసింది. ఇక డిసెంబర్ 31వ తేదీ నాటికి మొత్తం బకాయిలు చెల్లించాల్సిందేనని తమ డిమాండ్‌లో పేర్కొంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రతీ ఏడాది మార్చి 30లోగా చెల్లించేలా జీవో ఇవ్వాలని అసోసియేషన్ పేర్కొంది.

## హైకమాండ్‌దే నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉంది. మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటా. జూబ్లీహిల్స్ లో పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి' అని పేర్కొన్నారు. కాగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తాను పోటీలో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అంటున్నారు. తాను సికింద్రాబాద్ ఎంపీగా రెండు సార్లు గెలిచానని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభవృద్ధి కోసం కృషి చేశానన్నారు. ఎంపీ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశానన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా తన మనసులోని మాటను వెల్లడించారు అంజన్ కుమార్ యాదవ్. 'నా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి. అందులో భాగంగా నాకు టికెట్ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలిఉమ్మడి ఏపీ నుండి యాదవ సామాజికవర్గంకి మంత్రి పదవి కేటాయించారు. నాకన్న సీనియర్లు ఎవరు లేరు....నాకు అన్ని అర్హతలు ఉన్నాయి. హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం లేదు కాబట్టి నాకు అవకాశం ఇచ్చి మంత్రి ఇవ్వాలి. కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నేను ఉన్న ఇప్పుడు నాకు అవకాశం ఇవ్వాలి. జూబ్లీహిల్స్‌లో సర్వే చేస్తే అంజన్ కుమార్ యాదవ్ పేరు వస్తుంది' అని పేర్కొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమా..? సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే సబిత ఫైర్




**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కేటాయిస్తారా లేదా అని నిలదీశారు. ఒక వైపు డబ్బులు లేవంటూనే ఉస్మానియా విశ్వ విద్యాలయానికి వెళ్లి ఎన్ని నిధులు కావాలో చెప్పండి అన్న సీఎం గారు.. ఆ నిధులతో పాటు ఇప్పటి వరకు బకాయిపడ్డ రూ. 10 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయండి అని ఆమె డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుండి వృత్తి విద్య కళాశాలలు, 16 నుండి డిగ్రీ, పీజీ కళాశాలలు బంద్ చేస్తామంటున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇంటర్ కళాశాలల పరిస్థితి కూడా అంతే.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాక ప్రయివేట్ కళాశాలలు ఉద్యోగులకు జీతాలు చెల్లించలేక, అద్దె ఇతర ఖర్చులకు నిధులు లేక మూత పడే స్థాయికి వచ్చాయి. హాజరు శాతం,ఉత్తీర్ణత అంటూ కొర్రీలు పెడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చింది. దాదాపు 20 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి గారు ఏం చేస్తున్నట్లు? చాలా కళాశాలల్లో ఫీజు బకాయిలు ఉన్నందున యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదు.. కొంత మంది డబ్బులు కట్టి తీసుకుంటున్నారు అని సబిత తెలిపారు. రాష్టానికి ఒక్క రూపాయి ఆదాయం రాని కరోనా సమయంలోనూ విద్యార్థులకు సంభంధించిన నిధులు ఆపలేదు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారు.. సరైన తిండి, వసతులు లేక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పెద్ద ఎత్తున కళాశాలలు మూతపడుతున్నాయి. వేల కోట్ల కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తూనే ఉపాధ్యాయుల, ఉద్యోగుల టిఏ, డిఏలకు డబ్బులు లేవంటూన్నారు. ఇదెక్కడి న్యాయం సీఎం గారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల విదేశీ విద్యను సాకరం చేసే ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు వెంటనే విడుదల చేయండి. ఇప్పటికైనా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి ముఖ్యమంత్రి గారు అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు.

## సింగరేణిని రక్షించింది కేసీఆరే : మిర్యాల రాజిరెడ్డి



హైదరాబాద్ : సింగరేణిని రక్షించింది కేసీఆరే అని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి నిర్వీర్యం కావడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కారణమని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి మిర్యాల రాజిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 2050 వరకు థర్మల్ పవర్ వుండవద్దని కుట్ర పన్నారు. బొగ్గ బ్లాకులను ప్రయివేటీకరణ చేస్తున్నారు. కేసీఆర్ ను ఒప్పించి కొప్పుల ఈశ్వర్ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. సింగరేణి కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇప్పించింది కేసీఆర్ ప్రభుత్వం. సింగరేణిలో 40వేలమంది కార్మికులు ఉండటానికి కారణం కేసీఆర్. కేసీఆర్ సీఎం కాకపోతే సింగరేణిలో 25వేల మంది ఉద్యోగులు ఉండేవారు కాదు అని రాజి రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కార్మికసంఘాలకు గౌరవాధ్యక్షులుగా పనిచేసినవారు రాజీనామా చేశారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం మీటింగ్ పెట్టుకుని కొప్పుల ఈశ్వర్‌ను ఎన్నుకున్నాం. కార్మిక చట్టాలకు అనుగుణంగా కొప్పుల ఈశ్వర్‌ను గౌరవాధ్యక్షుడిగా ఎన్నుకున్నాం. అంతకుముందు అనేకమంది తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి గౌరవాధ్యక్షులుగా పని చేశారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా ప్రకటించకపోతే కార్యాచరణ ప్రకటిస్తాము అని రాజిరెడ్డి హెచ్చరించారు.

# ఈనెల 17న విశ్వకర్మ విరాట్ యజ్ఞ మహోత్సవం





**రాజేంద్రనగర్,సెప్టెంబర్14(సూర్యరేఖ)** విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ శాంతినగర్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) సంఘం అధ్యక్షులు పులిగిళ్ల శ్రీనివాసాచారి వివరించారు.ఈ మేరకు భక్తులు,విశ్వకర్మ బంధువులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పులిగిళ్ల శ్రీనివాసాచారి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా గుర్తించి సెలవును ప్రకటించిందని,రాష్ట్రప్రభుత్వం సైతం అధికారికంగా సెలవు ప్రకటించాలన్నారు. విరాట్ విశ్వకర్మ సృష్టికర్త అని,అలాంటి సృష్టికర్త మార్గదర్శకత్వంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ జీవితాన్ని గొప్పగా సాగించాలన్నారు.విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీన ప్రత్యేక పూజా కార్యక్రమాలను సైతం నిర్వహించనున్నట్లు వివరించారు.అందులో భాగంగా ఉదయం 7 గంటలకు విశ్వకర్మ పూజ విశ్వకర్మ యజ్ఞం మహాసభ,మహాప్రసాద వితరణ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ మేరకు కులబాంధవులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా... 17నుండి అక్టోబర్ రెండు వరకు సేవా కార్యక్రమాలు..




**కొల్చారం,సెప్టెంబర్14(సూర్యరేఖ)** మెదక్ జిల్లా, నర్సాపూర్ నియోజకవర్గం,కొల్చారం మండలంలో సేవా పక్షం మండల స్థాయి కార్యాశాల మండల అధ్యక్షుడు హరీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు వెల్మకన్న,మాజీ సర్పంచ్ రాజేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు వెల్మకన్న,మాజీ సర్పంచ్ రాజేందర్ లు మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 తేదీన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా 17తేదీ నుండి అక్టోబర్ 2తేదీ వరకు15 రోజులు సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు, అమ్మ పేరుతో మొక్కలు నాటడం,కుల వృత్తుల వారిని,రిటైడర్ అధికారులను సన్మానించడం, ప్రభుత్వ ఆసుపత్రిలు,పాఠశాలల్లో పండ్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు నిర్దేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్,మండల ప్రధాన కార్యదర్శులు చిట్కుల గిరి,పల్లె రవికాంత్ మండల ఉపాధ్యక్షుడు రవిగౌడ్ మండల కార్యదర్శి బాబాగౌడ్,బిజెపి మండల కోశాధికారి శివలాల,గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు పూల్ సింగ్,మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్,సేవా పక్షం మండల కన్వీనర్ హర్షవర్ధన్ రెడ్డి,కోకన్వీనర్ సంగమేష్,మాలవత్ అంజా బిజెపి జిల్లా నాయకులు అంజాగౌడ్, ఘనపూర్ పూర్ బూత్ అధ్యక్షులు మహేష్, అంసన్పల్లి బూత్ అధ్యక్షులు శివ,రంగంపేట భూత అధ్యక్షులు పోచందర్, మండల సీనియర్ నాయకులు రంగాగౌడ్,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధతో మిలాద్ ఉన్ నబి వేడుకలు..




**రాజేంద్రనగర్ లో ముస్లింల శాంతి ర్యాలీ..**
**ప్రశాంత వాతావరణంలో మిలాద్-ఉన్-నబి వేడుకలు.**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్14(సూర్యరేఖ)** ముస్లింల ఆరాధ్యదైవం మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా నిర్వహించే మిలాద్-ఉన్-నబి పర్వదిన ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా ఆదివారం జరుపుకున్నారు.పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ముస్లిం సోదరులు భారీ ఊరేగింపులు నిర్వహించారు.ర్యాలీలకు ముందు మసీదుల్లో సామూహిక ప్రార్థనలు చేశారు.పట్టణంలో పలు చౌరస్తాలలో అన్నదానం,యువకులు రక్తదానం చేశారు.ఈ నెల5న జరగాల్సిన సంబరాలు గణేష్ నిమజ్జనం నేపథ్యంలో ప్రభుత్వ సూచనల మేరకు ఆదివారానికి వాయిదా వేసినట్లు ముస్లిం మతపెద్దలు ప్రకటించారు. చింతల్మెట్, ఎంఎంప హడీ,నౌనెంబర్,కిషన్ బాగ్,పాకీజా హెూటల్ తో పాటు అన్ని బస్తీలలో ముస్లీం సోదరులు ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మసీదుల్లో మహ్మద్ ప్రవకర్త,ఆయన చేసిన త్యాగాలు సేవలను ఇమామ్‌లు ముస్లింలకు వివరించారు. ప్రవక్త చూపిన మార్గం అనుసరించాలని మహ్మద్ ప్రవక్త బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ప్రవక్త చూపిన మార్గం అనుసరించాలని,ఆయన జీవితం మానవళికి ఆదర్శమని పలువురు ముస్లిం పెద్దలు అన్నారు.ఆయన బోధనలను ఈ పర్వదినాన ముస్లింలు ఆచరించారు.పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ నేతృత్వంలో ఎసిపి శ్రీనివాస్,సిఐ నాగేశ్వర్ రావు,ట్రాఫిక్ సిఐ రాజు,పలువురు ఎస్ఐ,లు పర్యవేక్షిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు. రాజేంద్రనగర్ జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ ఆదేశాలతో సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్,చింతల్ మెట్



నౌనెంబర్ పహాడి,కిషన్ భాగ్ ప్రాంతాల్లో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూశారు.పోలీసులు ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.ఈ ర్యాలీలో నాయకులు గౌస్, తాహేర్,మహ్మద్ మోసిన్, మహ్మద్ చాంద్,మహ్మద్ నజీమ్ ఇస్మాయిల్ షఫీలతో పాటు పలువురు ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# డాలర్‌కు ప్రత్యామ్నాయం సాధ్యమా!

డీడాలరైజేషన్ అంటే ప్రపంచ దేశాలు అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థికం, కరెన్సీ నిల్వలలో అమెరికా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బదులుగా ప్రత్యామ్నాయ కరెన్సీలను ఉపయోగించాలని లక్ష్యంగా పెట్టుకునే ప్రక్రియ. ఇది దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక కార్యకలాపాలకు వర్తిస్తుంది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో అనేక దేశాలు వివిధ కారణాల వల్ల డీడాలరైజేషన్‌ను అనుసరిస్తున్నాయి. వాస్తవానికి, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత బ్రెట్టన్ వుడ్స్ ఒప్పందం ద్వారా చారిత్రక, ఆర్థిక నిర్మాణాత్మక అంశాల కారణంగా అంతర్జాతీయ వాణిజ్యానికి వినిమయ మాధ్యమంగా డాలర్‌ను నిర్ణయించారు. అమెరికాఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్దది, అత్యంత స్థిరమైనది. దాని ఆర్థిక మార్కెట్లు ముఖ్యంగా ట్రెజరీ బాండ్లు సులభంగా కరెన్సీలోకి మార్చుకోవచ్చు. అందుకే ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులచే విశ్వసించబడతాయి. చమురుతో సహా చాలా అంతర్జాతీయ వస్తువులు డాలర్లలో ధర నిర్ణయించబడి, వాణిజ్యంలో దాని వినియోగాన్ని బలోపేతం చేస్తున్నాయి. దీనికి తోడు, అమెరికా సంస్థలపై బలమైన నమ్మకం, చట్టపరమైన రక్షణలు, ప్రధానంగా డాలర్లలో పనిచేసే ాబె×ఖీ(ాశీఎఅవ్ఎ టశీతీ బెశీతీశ్రీఎఖఅవ ×త్వతీఎఖఅని ఖీఅఖఅఎఖుశ్రీ ఎవశ్రీవఎశీఎ ఎబఅఅఎఫ్ఆశీఅం%) వంటి వ్యవస్థల ప్రపంచ వినియోగం నుండి డాలర్ ప్రయోజనం పొందుతున్నది. ఇటీవల, అమెరికా ఆర్థిక ఆధిపత్యం అనేక దేశాల ఆర్థిక సార్వభౌమాధికారం, భౌగోళిక, రాజకీయలపై పెరుగుతున్న కారణంగా డీడాలరైజేషన్‌ను అనుసరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలకు డాలర్ ఆధారిత వ్యవస్థ ఒక ప్రధాన చోదకశక్తి. అందుకే రష్యా, చైనా, ఇరాన్ వంటి దేశాలు ఆర్థిక పరిమితులను నివారించడానికి డాలర్ ప్రత్యామ్నాయాలను వెతకడానికి ప్రేరేపించింది. 2025లో, అమెరికా తన సుంకాల విధానాన్ని గణనీయంగా విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ వాణిజ్య భాగస్వాములను లక్ష్యంగా చేసుకుంది. అందులో భారతదేశం, బ్రెజిల్ ఇప్పుడు 50% సుంకాలను ఎదుర్కొంటున్నాయి. ఈ రెండింటికి మించి, కొత్త సుంకాలను పొందుతున్న ఇతర దేశాలలో సిరియా (41%), లావోస్ (40%), మయన్మార్ (40%), తరువాత స్విట్జర్లాండ్ (39%), ఇరాక్ (35%), సెర్బియా (35%) ఉన్నాయి. బంగ్లాదేశ్, కంబోడియా, శ్రీలంక, తైవాన్, వియత్నాం వంటి ఆసియాలోని అనేక దేశాలు 19- 20% మధ్య సుంకాలను ఎదుర్కొంటున్నాయి. దక్షిణాఫ్రికా, లిబియా, బోస్నియా%ట% హెర్జెగోవినా దేశాలు 30%- 35% వరకు సుంకాలకు లోబడి ఉన్నాయి. ఇది అమెరికా వాణిజ్య చర్యల విస్తృత భౌగోళిక, ఆర్థిక పరిధిని ప్రతిబింబిస్తున్నది. డీడాలరైజేషన్‌కు ఇతర కారణాలు ఏమిటంటే, అనేక దేశాలు అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని, ద్రవ్యోల్బణం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు పెంపుదల లేదా కరెన్సీ షాక్‌ల వంటి డాలర్ సంబంధిత అస్థిరతల నుండి తమను తాము రక్షించుకోవాలని ఆలోచిస్తున్నాయి. గ్లోబల్ ఫైనాన్స్‌లో బహుళ ప్రామాణిక కరెన్సీకి కూడా ఒత్తిడి పెరుగుతున్నది. ఇక్కడ బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు స్థానిక కరెన్సీల వినియోగాన్ని లేదా చైనా క్రాస్-బోర్డర్ ఇంటర్‌బ్యాంక్ చెల్లింపు వ్యవస్థ వంటి ప్రత్యామ్నాయ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నాయి. డాలర్ నుండి వైవిధ్యభరితంగా మారడం ద్వారా, ఈ దేశాలు వాణిజ్యం, ద్రవ్యవిధానం, అంతర్జాతీయ చెల్లింపులపై ఎక్కువ నియంత్రణను పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. దీనిలో భాగంగా, అనేక దేశాలు అమెరికా డాలర్‌కు బదులుగా వారి స్వంత కరెన్సీలను ఉపయోగించి వాణిజ్యాన్ని ఎక్కువగా నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా సన్నిహిత రాజకీయ, ఆర్థిక సంబంధాలు ఉన్న దేశాలలో లేదా అమెరికా ఆంక్షలను దాటవేయడానికి ప్రయత్నిస్తున్న దేశాలలో ఈ ధోరణి పెరుగుతోంది. చైనా, రష్యా డాలర్ ఆధారిత లావాదేవీలను పక్కదారి పట్టించడానికి వారి స్వంత కరెన్సీలలో (చైనీస్ యువాన్, రష్యన్ రూబుల్) వాణిజ్యాన్ని గణనీయంగా విస్తరించాయి. భారతదేశం, రష్యాలు చమురు దిగుమతులు సహా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రూపాయలు -, రూబుల్‌లలో పరిష్కరించుకుంటున్నారు. టర్కీ, రష్యా, ఇరాన్ కూడా డాలర్ ఆంక్షలను నివారించడానికి స్థానిక కరెన్సీ వాణిజ్య ఒప్పందాలలో పాల్గొంటున్నాయి. ఇతర ద్వైపాక్షిక స్థానిక కరెన్సీ వాణిజ్య ఒప్పందాలు బ్రెజిల్, చైనా, అర్జెంటీనా కొన్ని వాణిజ్య ఒప్పందాలను బ్రెజిలియన్ రియల్ లేదా యువాన్‌లో పరిష్కరించుకుంటున్నాయి. దక్షిణాఫ్రికా, నైజీరియా వంటి కొన్ని ఆఫ్రికన్ దేశాలు ప్రాంతీయ బ్లాక్‌లలో స్థానిక కరెన్సీ వాణిజ్య ఏర్పాట్లను అన్వేషిస్తున్నాయి. సౌదీ అరేబియా, చైనా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి యువాన్ ఆధారిత చమురు వాణిజ్యం గురించి చర్చలు జరుపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని వాణిజ్య కూటములు (ట్రేడ్ బ్లాక్‌లు) ప్రత్యామ్నాయ కరెన్సీల గురించి ఆలోచిస్తున్నాయి. బ్రిక్స్ ట్రేడ్ బ్లాక్ (బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా, విస్తరిస్తున్న సభ్యులు) డాలర్‌ను దాటవేయడానికి ఇంట్రా-బ్లాక్ వాణిజ్యంకోసం ఒక సాధారణ లేదా పూల్ కరెన్సీ గురించి చురుకుగా చర్చిస్తోంది. యూరోపియన్ యూనియన్ (ఇయు) యూరో కరెన్సీ డాలర్‌కు సహజ ప్రత్యామ్నాయం. ఇది ఇప్పటికే ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక రంగంలో విస్తృతంగా ఉపయోగించబడుతోంది. డాలర్ ఆధారిత ఆంక్షలకు గురికావడాన్ని తగ్గించడానికి ప్రపంచ ఇంధన మార్కెట్లు, ఆర్థిక లావాదేవీలలో యూరో పాత్రను విస్తరించడానికి యూరోపియన్ యూనియన్ ఒత్తిడి చేస్తోంది. ఆగ్నేయాసియా దేశాల సంఘం దేశాలు ప్రాంతీయ వాణిజ్యాన్ని పెంచడానికి, కరెన్సీ ప్రమాదాన్ని తగ్గించడానికి స్థానిక కరెన్సీ పరిష్కార విధానాలను ప్రోత్సహిస్తున్నాయి. ుూజుూచీ వాణిజ్యంలో చైనీస్ యువాన్, ఇతర ప్రాంతీయ కరెన్సీల వినియోగాన్ని పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ఆఫ్రికన్ దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడానికి, విదేశీ కరెన్సీలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి స్థానిక ఆఫ్రికన్ కరెన్సీలలో వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి మార్గాలను అన్వేషిస్తోంది. లాటిన్ అమెరికన్ బ్లాక్స్ మెర్కోసూర్ (ఉదా.బ్రెజిల్, అర్జెంటీనా) ద్వైపాక్షిక వాణిజ్యంకోసం బ్రెజిలియన్ రియల్, అర్జెంటీనా పెసో, చైనీస్ యువాన్‌లను ఎక్కువగా ఉపయోగిస్తున్నా యి. (బొలివేరియన్ అలయన్స్) దేశాలు డాలర్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు సమీప భవిష్యత్తులో ఒక సాధారణ కరెన్సీని ప్రవేశపెడితే, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్), గోల్డ్‌న్ సాచ్స్ వంటి ప్రముఖ ఆర్థిక సంస్థలు ప్రపంచ విదేశీ మారక నిల్వలలో అమెరికా డాలర్ వాటా వచ్చే దశాబ్దంలో 10- 20% తగ్గవచ్చని అంచనా వేస్తున్నాయి. అంటే దాదాపు 58% నుండి 38- 48% మధ్యకు తగ్గే అవకాశం ఉంది. అయినప్పటికీ డాలర్ దాని ద్రవ్యత, సంస్థాగత విశ్వాసం, ప్రపంచ ఆర్థికంలో పాత్ర కారణంగా ప్రపంచ ఆధిపత్య కరెన్సీగా ఉంటుందని భావిస్తున్నారు. డాలర్ పతనం కాకుండా క్రమంగా క్షయం మాత్రమే ఉంటుంది. ఇది డాలర్‌ను పూర్తిగా భర్తీ చేయడం కంటే బహుళ ప్రామాణిక కరెన్సీ వ్యవస్థ వైపు అడుగులు వేయడాన్ని తెలియజేస్తున్నది. 2024- 25 ఆర్థిక సంవత్సరం నాటికి, భారతదేశం - అమెరికా బలమైన ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాన్ని కొనసాగించాయి. మొత్తం వాణిజ్యం విలువ 131.84 బిలియన్ డాలర్లు. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 86.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది గత సంవత్సరం కంటే 11.6% పెరుగుదలను సూచిస్తున్నది. అయితే అమెరికా నుండి దిగుమతులు 7.44% పెరిగి 45.33 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. దీని ఫలితంగా భారతదేశానికి 41.18 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులు లభించింది. ఇది ఆర్థిక సంబంధాల బలాన్ని నొక్కి చెబుతున్నది. భవిష్యత్తులో, వివిధ రంగాలలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో రెండు దేశాలు 2030 నాటికి తమ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. అయితే, ఆగస్టు 2025 లో భారత ఎగుమతులపై అమెరికా 50% సుంకం విధించడం వంటి ఇటీవలి పరిణామాలు దీనిని ప్రభావితం చేసే అవకాశం ఉంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా తన స్థానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీల వైపు వ్యూహాత్మక, చురుకైన పాత్ర పోషించాలి. బ్రిక్స్ వ్యవస్థాపక సభ్యురాలిగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ప్రభావవంతమైన ఆర్థిక వ్యవస్థగా, భారతదేశం ద్వైపాక్షిక, బహు పాక్షిక వాణిజ్య ఒప్పందాలలో ముఖ్యంగా తోటి బ్రిక్స్ దేశాలు, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని కీలక భాగస్వాములతో భారత రూపాయిని ఉపయోగించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆర్థిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, కరెన్సీ స్వాప్ ఏర్పాట్లను ప్రోత్సహించడం, వ్యాపారాలను రూపాయలలో ఇన్‌వాయిస్ చేయడానికి ప్రోత్సహించడం ద్వారా, భారతదేశం తన కరెన్సీపై నమ్మకాన్ని పెంచుకోవడంలో సహాయపడుతుంది.

# గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత ఆరోగ్య శిబిరం




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్14(సూర్యరేఖ)** సబ్జిమండి గంగపుత్ర సంఘం ఆవరణలో సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్,సంఘం సభ్యుల పర్యవేక్షణలో మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిభిరం విజయవంతమైనది.ఈ ఉచిత ఆరోగ్య శిభిరంలో సంఘంసభ్యులు సోదరీమణులు గంగపుత్ర బంధుమిత్రులు సబ్జిమండి, కార్వాన్,జియాగూడ తదితర ప్రాంతాల బస్తీ వాసులు 350 మందికి పైగా వచ్చిన వారిని డాక్టర్లు మొహమ్మద్ సిద్ధిక్ అజాం,డా.లోకనాథ్ సీపానా,డా.ఐజాజ్ బైగ్ డా.ఆర్.శ్రీకాంత్ డా.అన్వార్ అహమద్,లు పరీక్షించి,అవసరమైన వారికీ ఉచిత బీపీ,షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు.డాక్టరుల సూచనలు,సలహాల మేరకు వారికీ ఉచిత మెడిసిన్ (మందులు) అందించడం జరుగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్



మాట్లాడుతూ...మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిభిరంలో పాలొన్న డాక్టర్లకు కృతజ్ఞతాపూర్వక దంద్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనందేసి వేణు బాబు,మాజీ అధ్యక్షులు గూడ బోయిన శివరత్నం,ఉపాధ్యక్షులు గుడుమని కేశవులు,అంబటి విజయనంద్,గుర్రం గిరి,బాధ రాజ్ కుమార్,మురారి సాయికుమార్ కోశాధికారి గూడ బోయిన శ్రీనివాస్,తదితర సభ్యులు పాల్గొని సహాయ,సహకారాలు అందించారు.

# మల్లాపూర్ మెయిన్ రోడ్ నుండి అన్నపూర్ణ ఈస్ట్ కాలనీకి త్వరలో అప్రోచ్ రోడ్డు




## నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్,సెప్టెంబర్14(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లోని అన్నపూర్ణ ఈస్ట్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆదివారం పర్యటించి కాలనీలో జరుగుతున్న బాక్స్ డ్రైయిన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నెమలి అనిల్ ని కలిసి చట్నీ బౌల్ హొటల్ పక్కన మెయిన్ రోడ్ నుండి స్ట్రీట్ నెంబర్-6 మీదుగా తమ కాలనీకి అప్రోచ్ రోడ్డును మంజూరు చేపించాల్సిందిగా కోరడం జరిగింది.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో అతిత్వరలో అప్రోచ్ రోడ్డును అధికారులతో మాట్లాడి మంజూరు చేసేందుకు కృషి చేస్తామని నెమలి అనిల్ కుమార్ బరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.ఎస్.ఎన్.చౌదరి,అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కటర్ల శేఖర్ బాబు,భాను చందర్ రెడ్డి ఎండీ.నధీమ్,విలయత్ ఖాన్ లక్ష్మీపతి ప్రదీప్ రఘు ప్రసాద్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు





**బెల్లంపల్లి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ఈ నెల 11 నుండి 17 వరకు ఘనంగా నిర్వహించనున్నట్టు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.కార్యక్రమాల్లో భాగంగా బెల్లంపల్లి స్టేషన్ రోడ్ కాలనీ రైల్వే రడగంబాల బస్తీలో కామ్రేడ్ దాసరి తిరుపతి గౌడ్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాబు ముఖ్యంగా పాల్గొన్నారు. కమ్యూనిస్టు పార్టీ 1925లో స్థాపితమై భారత స్వాతంత్ర సంగ్రామం లో ప్రముఖ పాత్ర పోషించింది.తెలంగాణలో నైజాం పాలన జమీందారీ,దొరలపై ప్రజలందరి చైతన్యాన్ని నింపి వారిని బానిసత్వం నుంచి విముక్తి చేయడం కోసం సమర పోరాటం చేసింది.ఈ పోరాటంలో 4500యువ కమ్యూనిస్టులు వీర మరణం చెందగా 3000 గ్రామాలను విముక్తి చేసి పదిలక్షల ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంచిన ఘనతలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం మతవాదాన్ని పెంపొందిస్తూ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని యత్నిస్తున్నందున ప్రజలు ఆచరణాత్మకంగా చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించి విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ప్రత్యేకంగా తెలిపారు.

## క్రీడాలను ప్రోత్సహిస్తున్న అభ్యాస పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి.నస్రీన్

బెల్లంపల్లి ఒకప్పుడు ఆటలకు పెట్టింది పేరు.. అలాంటి పేరును మళ్ళీ పునరావృతం చెయ్యాలి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** బెల్లంపల్లిలోని అభ్యాస పాఠశాల తరపున పట్టణంలోని ఫుట్ బాల్ క్రీడాకారులకు ఫుట్ బాల్ ను బహుకరించడం జరిగింది.ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి.నస్రీన్ మాట్లాడుతూ... బెల్లంపల్లి ఒకప్పుడు ఆటలకు పెట్టింది పేరు, అలాంటి పేరును మళ్ళీ పునరావృతం చెయ్యాలి అని సూచించడం జరిగింది.అంతే కాకుండా ఫుట్ బాల్ లాంటి ఒక గొప్ప ఆటను ఎంచుకొని,అందులో రాణించడం చాలా గొప్పవిషయం అని కొనియాడారు.ఇందులో అభ్యాస స్కూల్ కరస్పండెంట్ బండారి రాజు (పి,ఈ,టి)సంధ్య, క్రీడాకారులు జితేందర్,సాయిఈశ్వర్,శివసాయి, రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్



**ఉప్పల్,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మీర్ పేట్ హెచ్బీకాలనీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ సూచించారు.ఆదివారం డివిజన్ పరిధిలోని బీ.కె.నగర్ కాలనీలో సంక్షేమ సంఘ నాయకులతో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...కాంక్రీట్ జంగిల్ గా మారుతున్న నేటి నగరంలో మొక్కలు నాటడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.మొక్కలు నాటి భావితరాల వారికి భవిష్యత్తును ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే,బీఆర్ఎస్ నాయకులు చారి బాలయ్యగౌడ్,కాలనీ నాయకులు పాల్గొన్నారు.

## 10కిలోల జింక మాంసం,3 జింక కొమ్ములు,ఐదు రైఫిల్స్ స్వాధీనం..డీసీపీ చంద్రమోహన్






**నాంపల్లి,హైద్రాబాద్, సెప్టెంబర్ 14(సూర్యరేఖ)** సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో టోలిచౌకి పోలీస్ స్టేషన్లలో నిషేధిత జింక మాంసం స్వాధీనం గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ చంద్రమోహన్ కేసు వివరాలు వెల్లడిస్తూ.. విశ్వసనీయ సమాచారం మేరకు టోలిచౌకీలోని మావిన్ క్లాసిక్ అపార్ట్మెంట్ వద్ద అర్ధరాత్రి సోదాలు నిర్వహించి జింక మాంసం అక్రమ రవాణా బట్టబయలు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సోదాలల్లో 10కిలోల జింక మాంసం, 3జింక కొమ్ములతో పాటు జింకల వేటకు ఉపయోగించిన ఐదు రైఫిల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఏపి09బీటీ 4716 నెంబర్ గల బొల్లెరో వాహనం సీజ్ చేసి,నిందితులు మొహమ్మద్ సలీం మొహమ్మద్ ఇక్బాల్ అరెస్టు చేయడం జరిగినదన్నారు. 10 కిలోల జింక మాంసంతో పటు సీజ్ చేసిన బొల్లెరో వాహనం అటవీ శాఖ అధికారులకి అప్పగించామన్నారు.నిందితులపై వన్యప్రాణి రక్షణ చట్టం1972 ప్రకారం కేసు నమోదు చేశామని,నిందితులకు జైలు శిక్షతో పటు జరిమానా తప్పనిసరి అన్నారు.ప్రజలు వన్యప్రాణి రక్షణలో సహక రించాలని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన ఆంధ్ర నాట్య ప్రదర్శన





**ఉప్పల్,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్ర మాలలో భాగంగా ఆదివారం సాయంత్రం బండి పేరిణి కుమార్ శిష్య బృందంచే ఆంధ్రనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ప్రార్థన గీతం,కుంభ హారతి పుష్పాంజలి,అలరిపు, వినాయక కౌతం శివ కైవారం మూషిక వాహన, సంధ్య సమయము దశావతరం,నవపారిజాతము అంశాలను కళాకా రులూ భావన,భవాని,భవ్య ఉజ్వల,మోక్షసారి ప్రగతి కేతన బిందుప్రియ సునీత, శ్రీజ ధరణి మాన్యశ్రీ,ప్రణీత అవని నిహారిక, హరిప్రియ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# జాతీయస్థాయి కరాటే పోటీలలో సత్తా చాటిన కరాటే అకాడమీ విద్యార్థులు





**ముంబైలో జరిగిన కరాటే పోటీలలో బంగారు పతకాలు సాధించిన మాస్టర్ కేశవ్.**

**నారాయణపేట,సెప్టెంబర్14(సూర్యరేఖ)** ఆదివారం ముంబై భివండిలో బ్రేవ్ యూత్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేష న్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో చీఫ్ ఆర్గనైజర్ రాజారామ్ దేవ సాని, అశోక్ దేవసాని సౌజన్యంతో నిర్వహిస్తున్న జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ పోటీల లో నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సీనియర్ మాస్టర్ అశోక్,తో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కటాస్ కుమిటి విభాగాలలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. బాలికల అండర్12 కటాస్ విభాగంలో జిల్లా కేంద్రానికి చెందిన ఆరాధ్య అండర్ 8 కటాస్ విభాగంలో జిల్లా కేంద్రానికి చెందిన భువనేష్,అండర్ 14 కటాస్ విభాగంలో శ్యాసన్ పల్లి గ్రామానికి చెందిన కార్తీక్,లు బంగారుపతకాలు సాధించారు. అదే విధంగా అండర్12 కుమిటి విభాగంలో జిల్లా కేంద్రానికి చెందిన భాను,అండర్ 14 కుమిటి విభాగంలో దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన శివశంకర్,లు బంగారు పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులకు మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్,సీనియర్ మాస్టర్స్ వీరాచారి మాస్టర్, అశోక్ మాస్టర్,నగేష్ మల్లూరి,రూపస్ పాల్,బాల ప్రసాద్ అనిల్,విద్యార్థుల తల్లిదండ్రులు రమేష్ లక్ష్మణ్ బాలమ్మ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# రామంతాపూర్ శ్రీనగర్ కాలనీలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు





**పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ.జలీల్ పాషా**

**ఉప్పల్,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో ఆదివారం మిలాద్ ఉన్ నబి వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఎండీ.వాషిద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అల్లా ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుతున్నానని అన్నారు. ప్రవక్త సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో రియాజ్, రహీం ఆఫ్సర్ మొయిన్ చింటూ,ఇస్మాయిల్, జహంగీర్,సలాం సాజిద్ అబ్దుల్ కలామ్, మొహమ్మద్ తాఫీక్ రఫీక్,మహమ్మద్,ఎండీ. ముస్తాక్,ఎండీ.బురాన్ జిల్లు,మహమ్మద్ అఫ్రిద్, శాబు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు పొందేందుకు ఈనెల15వ తేదీ చివరి అవకాశం..




**బెల్లంపల్లి,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎం ఏ పొలిటికల్ సైన్స్, ఎం ఏ ఇంగ్లీష్, ఎంకాం కోర్సులలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఈనెల 15వ తేదీ లోపు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సిపి గెట్-2025లో ఉత్తీర్ణులైన విద్యార్థులు,ఉత్తీర్ణులు కాని ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు సీట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. విద్యార్థులు ఈనెల 18,19,20 తేదీల్లో వెబ్ ఆప్షన్స్ ద్వారా ప్రాధాన్యతగా ఆప్షన్ పెట్టుకోవాలని ఆయన సూచించారు. గత సంవత్సరం ప్రారంభమైన పీజీ సెంటర్ విజయవం తంగా కొనసాగుతోందని, బెల్లంపల్లిలో స్థానికంగా లభిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. వివరాలకు 9959269975 నంబర్ ద్వారా సంప్రదించాలని తెలియజేశారు.

## వెంకటాపూర్ (కె)లో సొసైటీ సబ్ సెంటర్ కు తీర్మానం..



**నిజాంపేట,సెప్టెంబర్14(సూర్యరేఖ)**మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో కల్వకుంట పిఏసిఎస్ లో ఉన్నందున గ్రామానికి ఎరువులకు ఇబ్బంది ఉన్నందున గ్రామంలోని ముదిరాజు సంఘ భవనాన్ని సబ్ సెంటర్ కు కేటాయించడం జరుగుతుందని గ్రామస్తులందరి సహకారంతో ఏకగ్రీవ తీర్మానం చేశారు. గతంలో సబ్ సెంటర్ ఉండేదని,కొన్ని అనివార్య కారణాల వల్ల తీసివేయడం జరిగిందని తెలిపారు. మళ్లీ రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి,గ్రామస్తులు దయాకర్, ముత్యాల మధుసూదన్ రెడ్డి,భాస్కర్ గౌడ్,రాజలింగం గౌడ్,మైపాల్ సిద్ధరాములు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**నారాయణపేట,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా మందిర్,లో పాఠశాలలో 1990-91 సంవత్సరంలో 10వ,తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీగా ర్డెన్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట దయానంద విద్యా మందిర్ పాఠశాల వ్యవ స్థాపకులు శ్రీవిఠల్ రావు ఆర్య ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. దీంతో పాటు ఉపాధ్యాయులు మల్లికార్జున్ శ్రీనివాస్ ఘనప, ప్రభాకర్,నాగమ్మ,నారాయణ,కే.నారాయణ, అంబర్నాథ్ బ్రహ్మ య్య పద్మమ్మ,రామ్ చరణ్ సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో పని చేసి చనిపోయిన ఉపాధ్యాయులు కృష్ణ భగవాన్ సత్యనారాయణ పద్మమ్మ,విద్యార్థులు సత్యమ్మ,సుజాత నర్సింహారెడ్డి, మంజులకు నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..34 సంవత్సరాల తర్వాత మీరందరూ ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని,మీరందరూ మమ్మల్ని గుర్తించు కొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగ ఉంది. మీరందరూ ఇంతమంది కలిసి అ ద్భుతమైన కార్యక్రమం ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయులు అందర్నీ పేరు పేరున గుర్తించుకొని అందరిని సాదరంగా ఆహ్వానించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందని,మీరు మునుముం దు ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సతీష్, కృష్ణపవాడి,రాజేష్,నరసింహారావు, తిరుపతి,నరేందర్, కుషాల్,సంగీత,సంధ్యారాణి,గీత,సంగీత,వెంకటరా జేశ్వరి వెంకటేష్ రఘు రాంగౌడ్,వినోద్,రమాకాంత్ విద్యార్థులు అందరూ హాజరయ్యారు.

## నిజాంపేటలో ఊర పందుల స్వైర విహారం..



**నిజాంపేట,సెప్టెంబర్14(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఊర పందుల స్వైర విహారంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్ర పక్కన ఉన్నటువంటి ఖాళీ స్థలంలో పందుల కాపరి పందులను వదిలిపెట్టడంతో దుర్వాసనతో ఉండలేకపోతున్నామన్నారు. అలాగే బతుకమ్మ పండుగకు మహిళలు బతుకమ్మను తీసుకొని అదే దారిలో నుండి వెళ్లే పరిస్థితి ఉన్నందున అధికారులు స్పందించి ఆఊర పందుల నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తులు మహిళలు వేడుకుంటున్నారు.లేనిపక్షంలో గ్రామస్తులందరూ కలిసి కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## భూనిర్వాసితుల డిమాండ్ నేరవేర్చడం హర్షనీయం..



**నారాయణపేట,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** నారాయణపేటుకోడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరంకు 20 లక్షలు ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ భూమిని ప్రభుత్వానికి అప్ప చెప్పుతున్నట్లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఆదివారం నారాయణపేట మండల పరిధిలోని పెరపల్ల గ్రామంలో ఒప్పంద పత్రాలపై రైతులు సంతకాలు చేస్తున్న భూనిర్వాసితులతో ఆ సంఘం గౌరవఅధ్యక్షులు వెంకట్రామిరెడ్డి,సంఘం సలహాదారులు గోపాల్,బలరాం కలిసి మాట్లాడారు. భూనిర్వాసితుల డిమాండ్ ను ప్రభుత్వం నెరవేర్చడం హర్షణీయమని తెలిపారు. అదేవిధంగా ఇచ్చే పరిహారం ఎకరంకు రూ.20 లక్షలు ఒకే సారి ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమన్నారు. భూనిర్వాసితుల ఉద్యమములో పాల్గొన్న భునిర్వశితులకు ఉద్యమ అభినందనలు తెలిపారు.ప్రభుత్వం సేకరిస్తున్న భూ సేకరణకు భూ నిర్వాసితు లందరూ సహకరిస్తారని తెలిపారు.భూనిర్వాసితుల నుంచి ఒప్పంద పత్రాలను నారాయణపేట మండల తహశీల్దార్ అమరేందర్ కృష్ణ అద్వర్యంలో అధికారులు సేకరించారు.ఈ కార్యక్రమంలో పేరపల్లి గ్రామ భూనిర్వాసితుల సంఘం నేతలు అంజి, భీమప్ప,మిద్దె మీద అంజప్ప,హనుమంతు నర సింహులు,తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో వివాహిత ఆత్మహత్య..



**నిజాంపేట,సెప్టెంబర్14(సూర్యరేఖ)** వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది.ఈ మేరకు పోలీసు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన బండారి చిన్నక్క(37) వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతుంది. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివేసుకుంది.స్థానికుల సమాచారంతో ఘటలా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# గ్రామస్తులందరి సహకారంతో వనభోజనాలు





**నిజాంపేట,సెప్టెంబర్14(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం గ్రామస్తులందరి సహకారంతో కట్ట మైసమ్మ తల్లికి గ్రామదేవతలకు దూపదీప నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు కుంటలు అలుగులు పారడంతో గ్రామదేవతలకు నైవేద్యాలు సమర్పించి గ్రామస్తులందరికీ వనభోజనాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి కులాలకు అతీతంగా వచ్చి భోజనాలు చేసి పోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తప్పని యూరియా కష్టాలు






**నిజాంపేట,సెప్టెంబర్14(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలోని ఆదివారం సొసైటీకి 440 బస్తాల యూరియా లారీలోడ్ రావడంతో రైతులు క్యూలైన్ లో బారులు తీరారు.యూరియా కోసం వారం రోజుల నుండి ఎదురుచూస్తున్న సొసైటీకి ఒక యూరియా లోడ్ రావడం యూరియా రైతులకు సరిపోవడం లేదని ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు రైతులకు నచ్చజెప్పి రైతుల నుండి పట్టా పాసుబుక్,ఆధార్ కార్డు, ద్వారా రైతుకు ఒక యూరియా బస్తాను అందిం చారు. ఒక యూరియా బస్తాతో ఎన్ని ఎకరాలకు చల్లుకోవాలని అధికారులను ప్రశ్నించగా త్వరలోనే యూరియా కష్టాలు లేకుండా చూసుకుంటామని రైతులకు అధికారులు భరోసా కల్పించారు.అలాగ యూరియా పంట పొలాలకు మోతాదుగా చల్లుకోవాలని ఎక్కువ చల్లుకున్నట్లయితే పంట నష్టం చేసుకునే వారు అవుతారని తెలిపారు.

# ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగించుకోవాలి







## వీఆర్4 సహయోగ్ చారిటబుల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం..

**మణికొండ,సెప్టెంబర్14(సూర్యరేఖ)** పేద ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగించుకోవాలని వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు అన్నారు.ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీధర్ క్లినిక్ సమన్వయంతో మణికొండ గవర్నమెంట్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం ఈఎన్టీ డాక్టర్ జీవీఎస్ రావు,జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీనివాస్ ఆదిత్య,ఎముకల డాక్టర్ శశివర్ధన్,పంటి డాక్టర్ బి.శ్రీకాంత్,స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ సునీత,సైక్రియాట్రిస్ట్ వినీల అన్నే,ఆక్యుపంక్చర్ డాక్టర్ మనోహర్ల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ ప్రజా సంక్షేమ కార్యక్రమానికి సామాజిక సేవకులు ఎన్.ప్రభావతి బి.శివరామకృష్ణ వారి సంపూర్ణ మద్దతు సేవలందించడం అభినందనీయమని శిబిరానికి స్థానిక ప్రజానీకం తరలివచ్చి పద్ధతి ప్రకారం ముందుకు సాగి దరిదాపు 700 మంది సంబంధిత డాక్టర్ల సలహాలు పొందారు. అనంతరం ఉచిత మందులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు దిలీప్ కక్కడ్,తబ్రేజ్ హుస్సేన్,హరిహరనాథ్ రెడ్డి,తమ్మిశెట్టి రాజశేఖర్ మోహన్ కుమార్,సంగం శ్రీకాంత్ లతో పాటు డాక్టర్ వెంకట్ రెడ్డి,డాక్టర్ జాఫర్,స్థానిక నాయకులు కస్తూరి నరేందర్,రామకృష్ణ రెడ్డి సంగం కిరణ్,పురుషోత్తం సీతారాందాస్ జితేందర్ గంగాధర్ శాస్త్రి,శ్రవణ్ కాంతారావు విజయలక్ష్మి రాంబాబు,యాలల కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్



దేవర వంశీ

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పుట్టిన రోజు పురస్కరించుకొని సేవా పఖ్వాడ 2025 కార్యక్రమంలో భాగంగా గుడిమల్కాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ యందలి శివబాగ్ ప్రాంతంలోని తాళ్లగ్డ కబ్బాడి స్టేడియంలో సెప్టెంబర్ 16,17 తేదీలలో 16 కంటే ఎక్కువ వయస్సు గల గ్రూప్ వారితో వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహించడం జరుగుతోందని బిజెపి సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ డివిజన్ అభివృద్ధి కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవర వంశీ మాట్లాడుతూ..వాలీబాల్ టోర్న మెంట్ పోటిలకై నాంధి ప్రక్రియ కొనసాగు తోందని,సెప్టెంబర్ 15చివరి రోజని రిజిస్ట్రేష న్లు,ఇతర వివరాల కోసం సెల్ నెంబర్ 9908110529లో సంప్రదించాలని దేవర వంశీ కోరారు.

# కోతులకు భయపడుతున్న గ్రామ ప్రజలు





**అరుస్తే కరుస్తాం అన్న చందంగా మారిన కోతులు..**
**కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలి..**
**రోడ్లపైకి వెళ్ళుటకు జంకుతున్న ప్రజలు..**
**పాఠశాలకు వెళ్లడానికి భయపడుతున్న విద్యార్థులు..**

**కొల్చారం,సెప్టెంబర్14(సూర్యరేఖ)** కొల్చారం మండల వ్యాప్తంగా కోతులు జనవాసాలలోకి గుంపులు,గుంపులుగా ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది. కోతులకు భయపడతున్న వివిధ గ్రామాల ప్రజలు అరుస్తే కరుస్తామన్న చందంగా మారిన కోతులు ఆకలితో అలమటిస్తూ, అడవులను వదిలేసి గ్రామాల్లో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. కోతుల దాడులలో గాయపడిన వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నాయి.గ్రామాల్లో ఇంటి తలుపులు వేయడం మర్చిపోతే ఇక అంతే సంగతులు కోతులు ఇంట్లోకి ప్రవేశించి వంట సామాగ్రి దుస్తులు,ఆహార పదార్థాలు చిందర–వందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి.తమ అవసరాల కోసం ప్రజలు రోడ్లపైకి వెళ్లడానికి జంకుతున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి భయపడుతున్నారు.వసతి గృహాలలో ఉన్న విద్యార్థినీ,విద్యార్థులు కోతుల బారినపడి గాయాలైన సందర్భాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కోతుల బెడద వల్ల మండల వ్యాప్తంగా రైతాంగానికి,వ్యవసాయ రంగానికి రక్షణ లేకుండా పోయింది.కోతులు ఆగం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి రక్షించాలని కొల్చారం మండలం వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# గత ఎన్నికల్లో ఎమ్మెల్యేకు తోకల శ్రీనివాస్ రెడ్డి చెమటలు పట్టించారు

**ఆస్తులు కాపాడుకునేందుకే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారారు..**
**ఏ పార్టీలో ఉన్నారో ఎమ్మెల్యే స్పష్టం చేయాలి..**
**ఎవరి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్‌లోకి పోయాడు..**
**బీజేపీ నాయకులు అడికె జనార్దన్,పాండుయాదవ్ లు**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్14(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తాను ఏ పార్టీలో ఉన్నాడో స్పష్టత లేకుండా పదవిలో కొనసాగడం అనైతికమని డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్,డివిజన్ అధ్యక్షుడు పాండుయాదవ్,లు విమర్శించారు.ఈ మేరకు కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజక వర్గం బీజేపీ ఇంచార్జ్ నాయకుడు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేకు చెమటలు పట్టించారని వారు అన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత కూడా ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని రాజేంద్రనగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే చెప్పుకోవడం సిగ్గుచేటని వారు ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన 2023 ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్టపోయిందన్న చందంగా ఎమ్మెల్యే గెలించారని వ్యాఖ్యానించారు .స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. కార్పొరేటర్ పై అనుచిత వాఖ్యలు తగవన్నారు. దమ్ము ధైర్యం లేదా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే డివిజన్ పరిధిలోని టిఎల్ఎం గార్డెన్,గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు,పిసిసి అధ్యక్షుడు సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. సమావేశంలో నువ్వెందుకు కూర్చుంటున్నావు ఆ సమావేశానికి సంబంధించిన బ్యానర్లు ఎందుకు వేసుకుంటు న్నావని,కార్యకర్తలతో కలిసి సమావేశాలలో ఎందుకు పాల్గొంటున్నావని వారు ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని,సొంత స్వలాభాల కోసం ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కార్యకర్తలను కాపాడుకోవడానికి మాత్రమే టీడీపీ నుంచి బీఆర్ఎస్,బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరావని ఎద్దేవా చేశారు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతున్నావని,కేవలం పార్టీ తీర్థం పుచ్చుకొని సొంత ఆస్తులను కాపాడుకోవ డానికి మాత్రమే పార్టీలు మారుతున్నావని ప్రశ్నించారు.మాజీ అధ్యక్షుడు ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్,లు మాట్లాడుతూ.. కార్పొరేటర్ సమస్యలపై దృష్టి పెట్టాలని డివిజన్ అభివృద్ధిపై దృష్టి సారించాలని వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత లేదని ఎలా అంటారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తమ్ముడిని చిత్తుచిత్తుగా ఓడించి 2 సార్లు గెలిచాడని ,అంటే ప్రజల ఆశీర్వాదము ఉంది కాబట్టి ప్రజలకు చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఆయనపై విశ్వాసం ఉంది కాబట్టే గెలవడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే సొంత తమ్ముడిని మట్టి కలిపించి ఈరోజు అధికారంలో ఉన్నాడంటే దానికి నిదర్శనం ఇదే అన్నారు. ఆయన కార్పొరేషన్ తరపు నుండి రూ.100 కోట్లు తీసుకొనివచ్చి రూ.100 కోట్ల సంబంధించిన అభివృద్ధి చేసిందు కాబట్టే కార్పొరేటర్‌గా రెండుసార్లు గెలిపించడం జరిగిందన్నారు. ప్రజలను మోసం చేస్తూ ముస్లిం ఓట్లతో గద్దెనెక్కుతూ ప్రజలను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు.ఇకనైనా వేశాలు మాని తీవ్రంగా ఖండించారు.కార్పొరేటర్ చర్చించడానికి సిద్ధంగా ఉన్నారని,ఎమ్మెల్యేతో వచ్చి ప్రజల సమక్షంలో చర్చించాలన్నారు.భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ నాయకులమని,దమ్ముంటే మీరు ఏపార్టీ నాయకులో చెప్పాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్,అడికే మహేందర్ నవారు మురళీధర్ రెడ్డి,సంతుగౌడ్,తలారి చిన్నా, మధుసూదన్ రెడ్డి,బబ్లూ ఎన్ను శంకర్ రెడ్డి సీహెచ్.ప్రభుదాస్ రఘునాథ్ ఎండీ షకీల్ రామ రావు,శేఖర్ యాదగిరి బాబు రావు మధుసూదన్ రవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల గురజాల రైతు వేదికలో దొంగతనం చేసిన దొంగల అరెస్ట్..

**వివరాలు తెలిపిన రూరల్ సీఐ హనుక్**



**బెల్లంపల్లి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం తాళ్ళగురిజాల రైతు వేదిక నుండి దొంగతనం జరిగిన ఘర్షణాత్మక ఘటనలో రెండు నేరస్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. గురిజాల రైతు వేదికలో వ్యవస్థాపించబడిన వీడియో కాన్ఫరెన్స్ కోసం ఉపయోగించే విద్యుత్ వెలుగుతో పనిచేసే 65 అంగుళాల టెలివిజన్,2 శబ్ద పెట్టెలు,1, సిపియు,1 అంప్లిఫైయర్ సంబంధిత కెబుల్స్, బ్యాటరీలు,రిమోట్లు మొత్తం రూ.1,90,000 విలువ కలిగిన ఆస్తులను దొంగిలించి తీసుకెళ్లినట్లు గుర్తించబడింది.ఏఈ ఓ గురిజాల ఫిర్యాదు చేయడంతో,సర్కిల్ ఇన్స్పెక్టర్ తాళ్ళగురిజాల, ఏఎస్ఐ అలీ,పిసి అరుణ్,లు కలిసి పూర్తిగా దర్యాప్తు చేపట్టారు.నమ్మదగిన సమాచారం ఆధారంగా పోచమ్మగడ్డ చౌరస్తా వద్ద విచారించినప్పుడు నసీం బైగ్ (జనకాపూర్),వర్మ శైలేష్ (బెల్లంపల్లి)ఇద్దరు ఆటోలో దొంగతనమైన వస్తువులను బెల్లంపల్లి వైపు తీసుకెళ్తుండగా పట్టుబడ్డారు.వివరణలో నసీం బైగ్ ఒప్పుకున్నాడు,రాత్రి వేళలో తమ స్నేహితుడు శైలేష్ తో కలిసి రైతు వేదిక తాళాన్ని బండ రాయితో పగలగొట్టి,ఆస్తులను దొంగిలించి జనకాపూర్ తాతయ్య కొట్టంలో దాచిపెట్టినట్లు తెలిపారు. ఈ చర్య ద్వారా ప్రజలు ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ సమస్యలు నేరుగా ప్రభుత్వానికి తెలియజేసే ప్రభుత్వ ఆస్తిని కాపాడటం జరిగింది.నేరస్తులను జ్యుడిషియల్ మేజిస్ట్రేట్, బెల్లంపల్లి ముందు రిమాండ్ కొరకు హాజరు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ హనుక్,త్రీటౌన్ ఎస్సై రామకృష్ణ,ఏఎస్ఐ అలీ,పిసి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరుల సమావేశంలో మాట్లాడిన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి..



**నారాయణపేట,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** జీవో 69 సాధించి నారాయణ పేట జిల్లాకు సాగు నీరు అందించాలని,గతంలో ఈ ప్రాంత ఎమ్మెల్యేలతో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేశారని. మక్తల్, నారాయణపేట,కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో రైతులకు సాగునీరు,ప్రజలకు త్రాగు నీరు అందుతుందని క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు.ఎత్తిపోతల పథకంలో భూనిర్వాసితులకు ఎకరానికి 14 లక్షల నష్టపరిహారాన్ని 20 లక్షలకు పెంచి ఇస్తున్నామని, ముఖ్యమంత్రి ఈ ప్రాంతం వ్యక్తి కావడంతో పరిహారం పెంపు సాధ్య మైందని చెప్పారు.ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు రైతులు తోడ్పాటు అందించాలని కోరారు.30 కిలోమీటర్ల దూరంలో కృష్ణానది ప్రవహిస్తున్న గత బీఆర్ ఎస్10 సంవత్సరాలలో జిల్లాకు త్రాగు,సాగు నీరు ఇవ్వలేదని పాలమూరు, రంగారెడ్డి పథకం ద్వారా త్రాగునీరు అందిస్తామని బిఆర్ఎస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. పాలమూరు, రంగారెడ్డి పథకంలో భాగంగ చివరి ఆయకట్టుగా ఉన్న జిల్లాకు సాగునీరు అందదు అని తెలిసి రైతులను,ప్రజలను ఈ ప్రాంత ఎమ్మెల్యేలు మోసం చేశారని మండి పడ్డారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం..దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో మాత్రమే రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నాం..రైతుల రుణాలు మాఫీ చేశాం,సన్న రకం వరిధాన్యానికి బోనస్ అందించి కొనుగోలు చేస్తున్నామని అన్నారు. భూ, నిర్వాసిత రైతులు చేపట్టిన రిలేనిరహార దీక్షలను మంత్రి విరమింపజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ శివకుమార్ రెడ్డి,నిర్వాసిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ..

**ఎమ్మెల్యే మదన్మోహన్**



**కామారెడ్డి,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** పేదలకు అవసరమైన సమయంలో స్పందించడం, సహకరించడం ఉపయోగపడడం కోసం నియోజకవర్గంలో మదన్ టీం24 గంటలు అందుబాటులో ఉంటారని,పేద ప్రజలు అధైర్య పడకుండా నేను ఉన్నాను అన్న ధీమాతో స్వతంత్రంగా స్వేచ్ఛగా నిజాయితీతో జీవించాలని వారందరికీ సహాయ సహకారాలు అందిస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ భరోసా కల్పించే విధంగా మాట్లాడారు. కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన సదాశివనగర్, రాజంపేట్, రామారెడ్డి తడ్వాయి,మండలాల నుంచి వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసిన 53 మంది లబ్ధిదారులకు 17 లక్షల 57వేల 500 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కామారెడ్డి లక్ష్మిగార్డెన్లో ఆదివారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే మదన్మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విధి వక్రీకరించి అనారోగ్యం పాలైనఆర్థికంగావెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా వైద్య%శీ% అందించడం వారికి తోడుగా అండగా నిలబడడం ఎంతో సంతృప్తికరమైన విషయం మని ఆయన అన్నారు.ఇప్పటి వరకు అత్యధికంగా సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి చెక్కులు పంపిణీ చేయడంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్న విషయాన్ని గర్వంగా తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు.అలాగే,ప్రభుత్వంచే అందే సహాయం ప్రతి ఒక్కరికి అందేలా,ప్రత్యేకంగా నియమించబడిన టీమ్ 24/7 పని చేస్తోంది అని వెల్లడించారు.వైద్య అవసరాలకు ఎవరైనా సాయం కావాలంటే,ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందుబాటులో ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సహాయ పథకాలు ఎన్నో కుటుంబాలకు ఆసరాగా ఉపయోగపడుతు న్నాయని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రజలకు సరైన సమయంలో సరైన విధంగా స్పందించి సత్వరమే వారికి ఆసరాగా ఉండే విధంగా సహాయ సహకారాలు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 15 సెప్టెంబర్ 2025

# చిన్న ఘనాపూర్ ఐఎంఎల్ డిపోలో.. సెక్యూరిటీ గార్డుల పోస్టుల సమస్య






**కొల్చారం,సెప్టెంబర్ 14(సూర్యరేఖ)** మెదక్ జిల్లాకొల్చారం మండలం చిన్న గణపురం ఐఎంఎల్ డిపోలో..గతంలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసిన కొంతమంది రిటర్మెంట్ అయ్యారు. వారి స్థానంలో కొత్తవారిని నియమించారని తెలుసుకున్న చిన్న ఘనాపూర్ గ్రామ నిరుద్యోగ యువకులు గతంలో ఉపాధి లేక ఐఎంఎల్ డిపో ముందు హమాలీ పని కోసం,సెక్యూరిటీ గార్డ్ కోసం,డిపోలో ఏదైనా సపాయి పని కానీ,ఆఫీస్ బాయ్ గా కానీ పని దొరుకుతదేమో అని గత రెండు నెలలు పగలు రాత్రి అనక టెంటు వేసుకొని కూర్చున్న రోజులు ఉన్నాయి. తీరా ఆరాతిస్తే గతంలో ధర్నా చేసిన హమాలి యూనియన్ సంఘంలో నుండి ఐదుగురు సభ్యులను హమాలి సంఘం యూనియన్ సంఘ సభ్యులకు తెలియకుండా సెక్యూరిటీ గార్డ్ పోస్టింగ్ ఇచ్చినట్లు తెలుసుకున్న చిన్నగనాపూర్ నిరుద్యోగ యువకులు గత వారం రోజుల క్రితం ఐఎంఎల్ డిపో ముందు ధర్నాకు దిగారు. సుమారు150 వరకు అమాలి యూనియన్ సభ్యులు ఉన్న వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఐఎంఎల్ డిపోలో సెక్యూరిటీగా ఒక్కరోజు డ్యూటీ చేస్తున్నారని తెలుసుకున్నారు. గ్రామ యువకులు వారిని బయటకు పంపేంతవరకు డిపో ముందు ధర్నా చేస్తామని చెప్పడంతో కొల్చారం పోలీసులు డిపో వద్దకు చేరుకొని నిరుద్యోగ యువకులను సముదాయించి మీరు ఏమైనా మాట్లాడుకోవాల్సి ఉంటే మీఊరు పెద్దల సమక్షంలో మాట్లాడు కోవాలని నిరుద్యోగ యువకులకు సముదాయించడంతో అక్కడి నుండి యువకులు వెళ్లిపోయారు.

**-ఐఎంఎల్ డిపోలో సెక్యూరిటీ గార్డుల సమస్య.**

గత వారం రోజుల క్రితం ఐఎంఎల్ డిపోలో సెక్యూరిటీ గార్డ్ పోస్టుల కోసం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకులు కొంతమంది పెద్దలు గ్రామ ప్రజల సమక్షంలో చిన్నగన్పూర్ గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకులకు సెక్యూరిటీ గార్డ్ పోస్టులు ఇవ్వాలని చిట్టీల ద్వారా నిర్ణయించారు.వారి సమక్షంలోనే పేర్లను కూడా నిర్ణయించిన విషయం అందరికీ తెలిసిందే.? ఇప్పటివరకు వారిని సెక్యూరిటీ పోస్ట్ కొంతమంది గ్రామ పెద్దలు,గ్రామ ప్రజల సమక్షంలో నిర్ణయించిన వారిని ఎందుకు సెక్యూరిటీ గార్డు పోస్టు ఇవ్వకపోవడంపై చిన్న ఘనపూర్ గ్రామంలో గందరగోళం నెలకొంది.

# కోలిండియా స్థాయిలో సింగరేణి క్రీడాకారులు రాణించాలి





**ఏరియా సింగరేణి జిఎం.రాధాకృష్ణ**

**మందమర్రి,సెప్టెంబర్ 14(సూర్యరేఖ)** మెలకువలతో తమ క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించి కోల్ ఇండియా స్థాయి పోటీల్లో సింగరేణి కార్మిక క్రీడాకారులు రాణించాలని ఏరియా సింగరేణి జిఎం ఎన్.రాధాకృష్ణ ఆకాంక్షించారు.ఏరియాలోని ఎల్లందు క్లబ్ లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 61వ వార్షిక క్రీడోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం రాధాకృష్ణ ప్రెసిడెంట్ ఆఫ్ (డబ్ల్యూపిఎస్ జిఏ) హాజరై పోటీలను ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సింగరేణి ఉద్యోగులకు ప్రతి సంవత్సరం క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయి పోటీలలో రాణించి ప్రతి సంవత్సరం అనేక బహుమతులు సాధిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు మెలకువలతో ఆటలు ఆడాలని అప్పుడే విజయం సాధించడం సులువు అవుతుందని అన్నారు. క్రీడలు జీవితంలో ఎదుగుదలకు ఆత్మ స్థైర్యానికి దోహదపడతాయని, క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలన్నారు.ఏరియా క్రీడాకారులు కోల్ ఇండియా పోటీలకు ఎంపికై పతకాలు సాధించి సింగరేణికి, ఏరియాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అయన కోరారు.సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి తోడ్పడతాయని ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మిక క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,ఉత్తమ



క్రీడాకారులుగా రాణించాలన్నారు. అనంతరం టేబుల్ టెన్నిస్, షటిల్ బాడ్మింటన్,బాడీ బిల్డింగ్,వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్,పోటీలను ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ఏరియా ప్రెసిడెంట్ రమేష్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,సీనియర్ పిఓ క్రీడల గౌరవ కార్యదర్శి ఎం.కార్తీక్,అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్,డబ్ల్యూపిఎస్ టీఏ జిఎ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ,జనరల్ కెప్టెన్ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయి నిధులు తక్షణమే విడుదల చేయాలి..

**బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్**



**నారాయణపేట,సెప్టెంబర్14 (సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...ఫీజురియంబర్మెంటు బకాయి నిధులలో కనీసం12 వేల కోట్లు తక్షణమే విడుదల చేసి మిగతా బకాయిలను విడతల వారీగా ఇవ్వాలని,ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యాలు సమాఖ్య చైర్మన్ రమేష్ బాబు,ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్కను కలిసి అడిగినా పట్టించుకోక పోవడం విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించడానికి,రాష్ట్ర ప్రభుత్వంచేస్తున్న కుట్రకు నిదర్శనమని బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ అన్నారు.ప్రజాపాలన గొప్పపాలన అంటూ గొప్పలు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం,విద్యావ్యవస్థలు నీరు కార్చడం అంటే భవిష్యత్ తరాల జీవితాలను అంధకారంలోకి నెట్టడమేనని మండిపడ్డారు.ప్రజా కర్షణ పథకాలకు నిధులు కేటాయించడానికి ఉంటాయికానీ,సమాజ అభివృద్ధిలో కీలక భాగమైన విద్యా వ్యవస్థకు నిధులు కేటాయించడానికి మనసు ఒప్పదా అని,మండిపడ్డారు. ఉపకార వేతనాలు,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని,లేనియెడల బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వెంకటేష్ యాదవ్ హెచ్చరించారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..





**రామాయంపేట,సెప్టెంబర్13(సూర్యరేఖ)**రామాయంపేటలో 44జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.రామాయంపేట సమీపంలో కోమటిపల్లి మీదుగా నిజామాబాద్ వైపు వెళ్తున్న భారీ లారీ ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ముందు వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు.వారిలో ప్రభాకర్ అనే డ్రైవర్ కాలు విరగడంతో వెంటనే హైదరాబాద్‌కు తరలించారు.సమాచారం అందుకున్న రామాయంపేట పట్టణ పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జాతీయ రహదారులపై నిర్లక్ష్యంగా డ్రైవింగ్ ప్రాణాలపై ఎలాంటి ముప్పు మోస్తుందో మరోసారి రుజువైన ఘటనగా ఈ ప్రమాదం నిలిచింది.

## ఉప్పల్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఓబిసి మోర్చా ఉప్పల్ కన్వీనర్ గా రావుల బాలకృష్ణగౌడ్ నియామకం..



**ఉప్పల్,సెప్టెంబర్14 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఓబిసి మోర్చా కన్వీనర్‌గా రావుల బాలకృష్ణగౌడ్,ను నియమిస్తూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు జేవియన్ మంగేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రావుల బాలకృష్ణగౌడ్ రెండోసారి ఓబీసీ మోర్చా కన్వీనర్ గా నియామకం జరిగింది.కన్వీనర్‌గా నియమితులైన రావుల బాలకృష్ణగౌడ్ మాట్లాడుతూ...ఓబీసీలను ఐక్యం చేస్తూ ఉప్పల్ నియోజక వర్గంలో బిజెపి పార్టీ ప్రతిష్ట కోసం పాటుపడతానని పేర్కొన్నారు.నాపై నమ్మకం ఉంచి మరోసారి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం లోని10 డివిజన్లోని ఓబీసీ నేతలను ఐక్యం చేసి అవసరమైన కార్యక్రమాలను చేపడతానని వెల్లడించారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు..



**రామాయంపేట,సెప్టెంబర్13(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద ఆదివారం ఉదయం యూరియా కోసం రైతులు బారులు తీరారు.గత పదిహేను రోజులుగా యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు యూరియా లారీ రావడంతో పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్ కట్టారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... ఒక్కో రైతుకు ఒక బస్తా మాత్రమే యూరియా అధికారులు పంపిణీ చేస్తున్నారని,అది తమకు ఒక్క ఎకరాకు కూడా అసలు సరిపోదని రైతులు తెలిపారు.యూరియా కొరతతో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు పేర్కొన్నారు.రైతులు తమ వరి పంటలు పొట్ట దశకు చేరుకున్నాయని,ఈ దశలో యూరియా వేయకపోతే ఎదుగుదల ఆగిపోయి పంట నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. యూరియా కోసం గత పదిహేను రోజులుగా పడిగాపులు కాస్తున్న ఫలితం లేదని,యూరియా కోసం ఎప్పుడు వస్తుందని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

# ప్రధాని మోడీ జన్మదినం,విశ్వకర్మ జయంతి, విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం





**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్14(సూర్యరేఖ)** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.డివిజన్ కార్యశాల(సేవా పక్వాడ) కార్యక్రమంలో భాగంగా దశలవారీగా డివిజన్లో నిర్వహించాల్సిన పలు కార్యక్రమాలపై కార్యచరణపై చర్చించారు. అదేవిధంగా సంబంధించిన కార్యక్రమాలకు బాధ్యతలు ప్రకటిస్తూ తగిన సూచనలు సలహాలు తెలిపారు. ఇందులో భాగంగా పలు కార్యక్రమాలు స్వచ్ఛభారత్ మొక్కలు నాటారు.గాంధీ జయంతి జవహర్ లాల్ నెహ్రూ జయంతి దివ్యాంగుల సన్మానం పలు అంశాలపై ముఖ్యవిలువైన సూచన లు సలహాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాని మోడీ జన్మదినం విశ్వకర్మ జయంతి,తెలంగాణ విమోచన దినోత్స వన్నీ పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు ఏర్పాట్లపై పార్టీ నాయకులతో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. సెప్టెంబర్ 17వ రక్తదాన శిబిరం జాతీయ జెండా ఆవిష్కరణ ప్రథమ ఇంజనీర్ విశ్వకర్మను స్మరించుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం



జరుగుతుందన్నారు. దీంతో పాటు సెప్టెంబర్18 స్వచ్ఛ భారత్ కార్యక్రమం,సెప్టెంబర్ 23బస్తీ పర్యటన,(ప్రజలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం) సెప్టెంబర్ 25 ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమం,దీంతో పాటు అక్టోబర్ 2 న మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి స్మరించుకోవడం సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2 వరకు మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో అన్ని బీజేపీ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి ఈవేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 17న బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ కార్యక్రమాలపై తమ తమ కార్యక్రమాలపై వివరించి ప్రతి ఒకరికి కార్యక్రమ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు.అందరూ తమకు పార్టీ అప్పగించిన కార్యక్రమాలను పూర్తి స్థాయిలో విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని కార్పొరేటర్ ప్రతి ఒక్కరికి తెలిపారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,రావుల భాస్కర్,అడికే మహేందర్,నవారు మురళీధర్ రెడ్డి,సంతూగౌడ్,తలారి చిన్నా, మధుసూదన్ రెడ్డి,బబ్లూ,ఎన్ను శంకర్ రెడ్డి, సీహెచ్.ప్రభుదాస్ రఘునాథ్ ఎండీ. షకీల్, రామారావు,శేఖర్,యాదగిరి,బాబు రావు మధుసూదన్,రవి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గత ఎన్నికల్లో ఎమ్మెల్యేకు తోకల శ్రీనివాస్ రెడ్డి చెమటలు పట్టించారు





**ఆస్తులు కాపాడుకునేందుకే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారారు..**
**ఏ పార్టీలో ఉన్నారో ఎమ్మెల్యే స్పష్టం చేయాలి..**
**ఎవరి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్‌లోకి పోయాడు..**
**బీజేపీ నాయకులు అడికె జనార్దన్,పాండుయాదవ్ లు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్14(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తాను ఏ పార్టీలో ఉన్నాడో స్పష్టత లేకుండా పదవిలో కొనసాగడం అనైతికమని డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్,డివిజన్ అధ్యక్షుడు పాండుయాదవ్,లు విమర్శించారు.ఈ మేరకు కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, నాయకుడు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేకు చెమటలు పట్టించారని వారు అన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత కూడా ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని రాజేంద్రనగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే చెప్పుకోవడం సిగ్గుచేటని వారు ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన 2023 ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్టపోయిందన్న చందంగా ఎమ్మెల్యే గెలించారని వ్యాఖ్యానించారు.స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు.కార్పొరేటర్ పై అనుచిత వాఖ్యలు తగవన్నారు.దమ్ము ధైర్యం లేదా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే డివిజన్ పరిధిలోని టిఎల్ఎం గార్డెన్,గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు,పిసిసి అధ్యక్షుడు సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. సమావేశంలో నువ్వెందుకు కూర్చుంటున్నావు ఆ సమావేశానికి సంబంధించిన బ్యానర్లు ఎందుకు వేసుకుంటున్నావని,కార్యకర్తలతో కలిసి సమావేశాలలో ఎందుకు పాల్గొంటున్నావని వారు ప్రశ్నించారు.నియోజకవర్గ అభివృద్ధిపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని,సొంత స్వలాభాల కోసం ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కార్యకర్తలను కాపాడుకోవడానికి మాత్రమే టీడీపీ నుంచి బీఆర్ఎస్,బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరావని ఎద్దేవా చేశారు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతున్నావని,కేవలం పార్టీ తీర్థం పుచ్చుకొని సొంత ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే పార్టీలు మారుతున్నావని ప్రశ్నించారు.మాజీ అధ్యక్షుడు ప్రేమ్ గౌడ్,సరికొండ వెంకటేష్,లు మాట్లాడుతూ..కార్పొరేటర్ సమస్యలపై దృష్టి పెట్టాలని డివిజన్ అభివృద్ధిపై దృష్టి సారించాలని వ్యాఖ్యలు చేశారని,ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత లేదని ఎలా అంటారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తమ్ముడిని చిత్తుచిత్తుగా ఓడించి 2 సార్లు గెలిచాడని,అంటే ప్రజల ఆశీర్వాదము ఉంది కాబట్టి ప్రజలకు చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఆయనపై విశ్వాసం ఉంది కాబట్టే గెలవడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే సొంత తమ్ముడిని మట్టి కలిపించి ఈరోజు అధికారంలో ఉన్నాడంటే దానికి నిదర్శనం ఇదే అన్నారు. ఆయన కార్పొరేషన్ తరపు నుండి రూ.100 కోట్లు తీసుకొని వచ్చి రూ.100 కోట్ల సంబంధించిన అభివృద్ధి చేసిండు కాబట్టే కార్పొరేటర్ గా రెండుసార్లు గెలిపించడం జరిగిందన్నారు.ప్రజలను మోసం చేస్తూ ముస్లిం ఓట్లతో గద్దెనెక్కుతూ ప్రజలను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు.ఇకనైనా వేశాలు మాని తీవ్రంగా ఖండించారు.కార్పొరేటర్ చర్చించడానికి సిద్ధంగా ఉన్నారని,ఎమ్మెల్యేతో వచ్చి ప్రజల సమక్షంలో చర్చించాలన్నారు.భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ నాయకులమని,దమ్ముంటే మీరు ఏపార్టీ నాయకులో చెప్పాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్,అడికే మహేందర్ నవారు మురళీధర్ రెడ్డి,సంతుగౌడ్,తలారి చిన్నా,మధుసూదన్ రెడ్డి,బబ్లూ,ఎన్ను శంకర్ రెడ్డి,సీహెచ్. ప్రభుదాస్,రఘునాథ్,ఎండీ షకీల్ రామ రావు,శేఖర్,యాదగిరి,బాబు రావు మధు సూదన్ రవి,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించాలి..

గాలయ్య.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్14 (సూర్యరేఖ)**విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మార్చే శక్తియని,ఆశక్తిని రూపకల్పన చేసే గురువు స్థానం సమాజంలో అపూర్వం అని,గురువు దైవంతో సమానం అన్న మాట శాశ్వత సత్యమని ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి,ట్రాస్మా గ్రేటర్ హైదరాబాద్ ప్రసిడెంట్,విఘేశ్వరా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్య అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గాలయ్య మాట్లాడుతూ... ఉపాధ్యాయుల కృషి వల్లే సమాజం సుసంస్కృతమవుతుందని అన్నారు. ప్రతిభావంతులైన,నిబద్ధతతో పనిచేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో చేర్చాలని ట్రాస్మా విజ్ఞప్తి,ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సత్కరించడం అనేది దైవకార్యం తో సమానం అని స్పష్టం చేశారు.ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా రాష్ట్ర స్థాయి గుర్తింపుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి..



**మందమర్రి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మందమర్రి పట్టణంలో చోటు చేసుకుంది. స్థానిక యాపల్ ఏరియా ప్రాంతంలో నివాసం ఉంటున్న సుకులాల్ యాదవ్ (31)ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు.పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన సుకులాల్ యాదవ్ ఉపాధి నిమిత్తం పట్టణానికి వచ్చి గత నాలుగు సంవత్సరాలుగా మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.పనికి త్వరగా వెళ్ళాలనే క్రమంలో వేడిగా ఉన్న బోజనం తొందరగా చల్లారాలని కూలర్ స్విచ్ ఆన్ చేయగా ఆది షాక్ ఇవ్వడంతో ఒక్క సారిగా విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయారు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై అతన్ని సమీపంలో గల ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించారు.అలాగే 108కి సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) చేసినప్పటికీ, సుకులాల్ యాదవ్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.పోస్ట్ మార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనపై మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ అదనపు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.


## పత్రికరీత్యం,ప్రజాస్వామ్యానికి ప్రాణం



**అందోల్,సెప్టెంబర్14 (సూర్య రేఖ)** ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం గా పరిగణించబడే పత్రికా రంగం సమాజానికి అద్దం పట్టే శక్తిగా నిలుస్తుందని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిని శేఖర్ ముదిరాజ్ అన్నారు .పత్రికా రంగం వార్తలను చేరవేయడమే కాదు నిజాన్ని వెలికి తీయడం ప్రజలలో చైతన్యం నింపడం,పాలకవర్గాలను జవాబుదారులుగా నిలబడం వంటి గొప్ప కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందన్నారు. ప్రజలకు నిజమైన నిష్పాక్షికమైన,సమయానుకూలమైన సమాచారం అందించడం,వార్తల ద్వారా ప్రజలలో అవగాహన పెంపొందించి వారిని సమాజ సమస్యలపై ఆలోచింపజేయడం,ముఖ్యంగా అణగారిన వర్గాలకు గొంతుకగా నిలిచివారి సమస్యలను వెలుగులోకితేవడం జర్నలిస్టుల నిజమైన ధ్యేయమన్నారు.మొత్తం మీద పత్రికా రంగం ప్రజాస్వామ్యానికి వాచ్ డాగ్ గా ప్రజల గొంతుకగా.చైతన్య దీప్తిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు.

# సింగరేణి సంస్థలో తేలని లాభాల వాటా





**సంస్థ లాభాల ప్రకటనకు ఆలస్యం బకాయిల కొరతే కారణమా.?**
**లాభాల ప్రకటన,వాటా చెల్లింపులపై ఏఐటీయూసీ, ఐఎన్టియూసిల వైఫల్యం.!**

**మందమర్రి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** కోల్ ఇండియాలో పిఎల్ఆర్ పై7 రోజుల్లో సమావేశం కానున్న తరుణంలో నేటి వరకు సింగరేణి యాజమాన్యం లాభాల వాటా తేల్చడం లేదు. నష్టాల్లోకి వెళ్లిన సంస్థను కార్మికులు కష్టపడి లాభాల్లోకి తీసుకువచ్చి లాభాల్లో నుండి వాటా తీసుకుంటున్న ఘనత కేవలం సింగరేణి కార్మికులకే దక్కుతుంది.అలాంటి సింగరేణి కార్మికులు వారి చెమటోడ్చి ఉత్పత్తిని తీసి సంస్థను గత 20 సంవత్సరాలకు పైగా లాభాల్లోకి నడిపిస్తూ ప్రభుత్వ దయాదాక్షిణ్యలతో లాభాల వాటాను క్రమ క్రమంగా పెంచుకుంటూ ఇప్పటి వరకు 33శాతం వాటా కార్మికులు తీసుకుంటున్నారు.గతంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు జూన్,జూలైలో ఇప్పించిన లాభాల వాటా నేడు అదే సంఘం గుర్తింపు సంఘంగా ఉన్నప్పటికీ నేటికీ లాభాలు చెప్పకపోవడంతో పోరాటాల సంఘం ఎందుకు యాజమాన్యానికి అనుకూలంగా మారిందని పలువురు కార్మికులు అనుకుంటున్నారు.

**దసరాకు 15 రోజులు ఉన్న తేలని లాభాలు.**

తెలంగాణ వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు సంస్థకు వచ్చిన లాభాలను ప్రతి దసరాకు ముందు చెల్లించడం ఆనవాయితీగా వస్తున్నది.పోరాటాల సంఘమైన ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన నిన్న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కనీసం లాభాల సంస్థకు వచ్చిన లాభాలను సైతం ప్రకటింప చేయడంలో విఫలమైనందున కార్మికులందరూ గుర్తింపు సంఘమును పట్ల విముఖత వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే లాభాలు ప్రకటించాల్సిన యాజమాన్యం ప్రకటించకపోగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ప్రతి పత్రాలు ఇచ్చుకుంటూ కాలయాపన చేస్తూ పండగకు 15 రోజుల ముందు కూడ లాభాలు ప్రకటింప చేయకపోవడం పట్ల కార్మిక సంఘాలపై నమ్మకం కోల్పోతున్నామని అనుకొంటున్నారు.

**సింగరేణి సంస్థలో డబ్బులు ఉన్నాయా..లేవా.?**

సంస్థకు ఇప్పటికే దాదాపు 42 వేల కోట్ల బకాయిలు ఉన్నట్లు పార్ల మెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది.ఆ డబ్బులు లేకపోవడంతోనే లాభాల ప్రకటన ఆలస్యం చేస్తున్నారని పలువురు కార్మికులు అనుకుంటున్నారు.తెలంగాణలో ఏ ప్రభుత్వం వచ్చిన లాభాల వాటా విషయంలో తమ ప్రభుత్వం గొప్పదనం చెప్పుకోవడమే సరిపోతుంది కానీ సంస్థకు వచ్చే బకాయిలను వసూలు చేయించడం ఎందుకు దృష్టి పెట్టడం లేదని విమర్శలు సైతం లేకపోలేదు. గత సంవత్సరం సంస్థ అభివృద్ధి కోసం పక్కకు పెట్టిన డబ్బులను ఏం చేశారో తెలపాలని,అసలు ఈ సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలు ప్రతిపక్ష కార్మిక సంఘాలు బహిరంగంగా విమర్శిస్తున్నా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు శాలువాలు కప్పడం వినతి పత్రాలు ఇవ్వడం యాజమాన్యం సాలకూత వ్యక్తం చేసిందని చెప్పడం ఆనవాయితీగా దసరాకు ఇప్పిస్తామని చెప్పడం మినహా ఏమి చెప్పలేక పోతుండడంతో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల పట్ల కార్మికులు వ్యతిరేకతతో ఉన్నట్లు తెలుస్తుంది.

**లాభాలను ప్రకటింప చేయని గుర్తింపు సంఘం ఎన్నికలెందుకు..**

సింగరేణి సంస్థ చైర్మన్ బలరాంతో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో పోరాటాల సంఘంగా చెప్పుకునే గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ యాజమాన్యంచే కనీసం సంస్థ లాభాలు చెప్పించలేని గుర్తింపు సంఘం హోదా ఎందుకనే విమర్శలకు గురవుతుంది. అంగీకారం కుదిరిన అంశాలపై సర్కులర్ల మాట పక్కకు పెట్టిన ఇప్పటికే ప్రకటించాల్సిన లాభాలపై సంస్థచే ప్రకటింప చేయక బహిష్కరించడం సరైనది కాదని పలువురు అంటున్నారు.గత నెలలో సంస్థ చైర్మన్ 5000 వరకు లాభాలు వచ్చినట్లు ప్రకటించగా అడిట్ పూర్తి అయినా నేటికీ సంస్థ లాభాలను తెలియచేయకపోవడానికి సంస్థ బకాయిల కొరతే కారణమా అని పలువురు కార్మికులు అనుకుంటున్నారు.గుర్తింపు సంఘం పనిచేయకుండా ప్రాతినిధ్య సంఘం ఆయన సర్కార్ సంఘం నేటికీ వినతి పత్రాలు శాలువాలకే పరిమితమైందని, ప్రతిపక్ష కార్మిక సంఘాలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.


**లాభాలపై కార్మికుల పెదవి విరుపు.**

ఇప్పటికే ఆడిట్ కాకముందే యాజమాన్యం సంస్థ చైర్మన్ 5000 వేళ కోట్ల లాభాలను చూచాగా ప్రకటించిన నేపథ్యంలో ఆడిట్ పూర్తయినా ఇప్పటివరకు సంస్థ నికర లాభాలను ప్రకటింప చేయకపోవడం పట్ల సంస్థకు ఎన్నికలు నిర్వహించాలని కోర్టుకు వెళ్లిన ఏఐటీయూసీతో చేతకాదని తేలిపోయిందని,ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని ఎందుకు పోరాటాలకు పిలుపునివ్వకపోవడానికి ఏమైనా లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయా అని కార్మికులు అనుకుంటున్నారు.

**లాభాలు ప్రకటించక బదనామవుతున్న సింగరేణి సంస్థ,గెలిచిన సంఘాలు..**

ఆడిట్ పూర్తయిన వెంటనే సంస్థ లాభాలు ప్రకటించడం ప్రభుత్వం వాటా ప్రకటించడం ఆనవైతిగా వస్తుండేది కానీ ఇప్పటికే లాభాలు ప్రకటించకపోవడంతో కార్మికుల్లో ఈ యాజమాన్యం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి ఐఎన్టియుసి సంఘాలు కార్మికుల్లో బదనామవుతున్నది.ఇంత బదనామవుతున్న ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ప్రతిపక్ష సంఘాలు బహిర్గతంగా పదే పదే విమర్శిస్తున్నాయి. గెలిచిన సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా మారి పోరాటాలకు దూరమయ్యారని ప్రతిపక్ష సంఘాలైన సిఐటియు,హెచ్ఎంఎస్,టీబీజీకేఎస్ లాంటి సంఘాలు వినతి పత్రాలు ఇవ్వడం ధర్నాలు చేయడం ఆందోళన చేస్తున్న యాజమాన్యం స్పందించకపోవడం సరైన విధానం కాదని రాజకీయ జోక్యం సంస్థకు అంతా మంచిది కాదని విమర్శిస్తున్నారు.ఇప్పటికే ఎన్నికలు లేని కోల్ ఇండియాలో 22న పిఎల్ఆర్ బోనస్ పై సమావేశం నిర్వహిస్తుండగా సింగరేణిలో లాభాలను ప్రకటించకపోవడం పట్ల అసలు సంస్థకు లాభాలు వచ్చాయా లేదా కేవలం లెక్కలకే చెబుతున్నారా అనే అనుమానం కలుగుతున్నదని సంస్థ లాభాల నుండి డివిడెంట్లు తీసుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ ఉండకుండా సంస్థ బకాయిలు కాబట్టి 35 శాతం వాటాను చెల్లించాలని పలువురు కార్మికులు కోరుకుంటున్నారు.

## తల్లిని కోల్పోయిన నిరుపేద పిల్లలకు బాసటగా స్వామి వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ విట్టల్





**అందోల్,సెప్టెంబర్14(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో ముదిరాజ్ నిరుపేద కుటుంబమైన అశోక్ భార్య లక్ష్మి చిన్నతనంలో ఆకస్మికంగా మృతి చెందింది.ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉండగా వారి పై చదువుల బాధ్యతలను మొత్తం స్వామి వివేకానంద హై స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ విట్టల్ తీసుకున్నారు.జంగి కె గ్రామ పట్లోలా కుటుంబం కు చిన్నపటి నుండి సేవ చేసే గుణం వాలా వంశపారంపరంగా వస్తుంది.ఈ మేరకు విట్టల్ కు ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులందరూ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు**



**మంచిర్యాల,సెప్టెంబర్14(సూర్యరేఖ)** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హత గల జర్నలిస్టు లందరూ సద్వినియోగం చేసుకోవాలని టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు,కార్యదర్శి సత్యగౌడ్,లు సూచించారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో సభ్యులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... పాత్రికేయుల వృత్తి ప్రజాసేవతో ముడిపడి ఉందని,అయితే మనలో చాలా మంది ఆర్థికంగా బలహీన వర్గానికి చెందిన వారమేనని,కావున ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు ఇతర సంక్షేమ పథకాలను కూడా అందరికీ చేరేలా జర్నలిస్టులు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులు కేవలం వార్తా సేకరణలోనే కాకుండా,సంఘటిత శక్తిని వినియోగించి అధికారుల,ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని సూచించారు.జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యేలు,ఎంపీలను సంప్రదించి జర్నలిస్టుల గృహావసరాల డిమాండ్‌ను సమర్పించాలని సభ్యులకు సూచించారు. జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులని,మన సమస్యలను పరిష్కరించుకోవడానికి కూడా అదే ధోరణిలో ముందుకు సాగాలని సంఘటిత కృషితోనే మన గృహావసర సమస్యలు పరిష్కారమవుతాయని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శానగొండ శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శి సందీప్,వీరస్వామి,ఈసీ మెంబర్లు మద్ది వేణుగోపాల్ గౌడ్,సతీష్,సభ్యులు నెల్లూరి శ్రీనాథ్,ప్రవీణ్,సందీప్ కుమార్,వలస మణిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి..

**కేఎల్ఆర్**



**జల్ పల్లి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** పేదలకు అప్పన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ,శ్రీరామ కాలానికి చెందిన దుర్గడ్ సంగ్రం అనే వ్యక్తి అనారోగ్య కారణాలవల్ల చికిత్స పొందుతూ స్థానిక మాజీ కౌన్సిలర్ కే.లక్ష్మీనారాయణ ద్వారా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తు చేసుకోగా,మంజూరైన రూ.2.50 లక్షల చెక్కును ఆదివారం కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బాధితునికి అందజేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...ఆపత్కాలంలో పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలతో పాటు,ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అనేక నిధులు అందించి వారికి అండగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్,తదితరులు ఉన్నారు.

## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదాన కార్యక్రమం..



**జల్ పల్లి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అఫ్జల్ వాదియే ముస్తఫాలో ముస్లింలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మిలాద్ ఉన్ నబి పండుగను శాంతియుతంగా,ప్రేమతో నిర్వహించేలా మహమ్మద్ ప్రవక్త సందేశం అందించారన్నారు.ఈ మేరకు ఆదివారం మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని పేద ముస్లింలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.

## సగర సంఘం అభివృద్ధికి కృషి చేయాలి..

**సగర సంఘం ఆధ్వర్యంలో నూతన మహిళ కమిటీ నియామకం..**



**జల్ పల్లి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** సగర సంఘం అభివృద్ధికి మహిళలు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సగర సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర సగర మహిళ సంఘం ఆధ్వర్యంలో నూతన మహిళ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామకాలనీ మహిళ సగర సంఘం అధ్యక్షురాలిగా సంగిశెట్టి శశికళ,ప్రధాన కార్యదర్శిగా అత్తినారపు రాధ,కోశాధికారిగా పెబ్బేటి హారిక, ఉపాధ్యక్షురాలిగా పెబ్బేటి మీనా ఎన్నికయ్యారని అన్నారు. ఈనెల 24న ట్యాంక్ బండ్ పై సగర సంఘం ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర మహిళ సంఘం అధ్యక్షురాలు గండ్ల స్రవంతి,ప్రధాన కార్యదర్శి అత్తినారపు విజయలక్ష్మి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీకాంత్,జల్ పల్లి,శ్రీరామ కాలనీ సగర సంఘం అధ్యక్షులు ఆవుల బీచుపల్లి, ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి లింగస్వామి, కోశాధికారి చీర్ల నాగరాజు,ఉపాధ్యక్షులు శ్రీశైలం,సభ్యులు తిరుపతయ్య నాగేష్,కురుమూర్తి,నిరంజన్, శాంతయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# చిరంజీవితో 'మిరాయ్' దర్శకుడు సినిమా

తేజ సజ్జా, మంచు మనోజ్, శ్రియ కీలక పాత్రల్లో నటించిన ఫాంటసీ అడ్వెంచర్ మూవీ మిరాయ్... దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రంతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు పొందాడు. సుమారు పదేళ్లుగా సినీ రంగంలో ఉన్న ఆయన మిరాయ్‌తో భారీ హిట్ అందుకున్నారు. అయితే, తాజాగా మెగాస్టార్ చిరంజీవితో కార్తీక్ సినిమా ఛాన్స్ దక్కించుకున్నాడు. కానీ, దర్శకుడిగా కాదు. వాల్తేరు వీరయ్య విజయం తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో మరో సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించే అవకాశముంది. త్వరలోనే సెట్స్ మీదకు ఈ ప్రాజెక్ట్ వెళ్లనుంది. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్‌గా కార్తిక్ ఘట్టమనేని చేయబోతున్నారు. మెగాస్టార్‌తో తొలిసారి ఆయనకు ఛాన్స్ రావడంతో ఆయన సంతోషంగా ఉన్నట్లు తెలుస్తోంది. నిన్ను కోరి, ఎక్స్‌ప్రెస్ రాజా,ధమాకా, కార్తికేయ, చిత్రలహరి వంటి సినిమాలకు ఆయన సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు. తాజాగా విడుదలైన మిరాయ్ మూవీ సినిమాటోగ్రాఫర్ కూడా కార్తిక్ కావడం విశేషం. సినిమాటోగ్రాఫర్‌గా కార్తీక్‌కు మంచి గుర్తింపు ఉంది. దర్శకుడిగా పనిచేస్తూనే ఆయన తన కెమెరాకు కూడా పని చెప్తారు. డైరెక్టర్‌గా తొలిచిత్రం సూర్య వర్సెస్ సూర్య తర్వాత మిరాయ్‌తో భారీ హిట్ అందుకున్నారు.



## బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న బెల్లంకొండ 'కిష్కిందపురి'

టాలీవుడ్‌లో యువ హీరోగా తనకంటూ ఒక ప్రత్యే కతను చాటుకుంటున్న బెల్లంకొండ శ్రీనివాస్‌కు తాజాగా విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం అద్భుతమైన విజయాన్ని అందించింది. వివిధ జానర్‌లలో సినిమాలు చేస్తూ వెళ్తున్న బెల్లంకొండ శ్రీనివాస్.. గతంలో 'జయ జానకి నాయక'తో యాక్షన్ ఎంటర్టైనర్‌గా, 'రాక్షసుడు'తో సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను మెప్పించారు. ఇప్పుడు 'కిష్కిందపురి'తో హారర్ జానర్‌లో అదరగొట్టారు. సెప్టెంబర్ 12న విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం మొదటి రోజు నుంచే సూపర్ హిట్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ సినిమా విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ మార్కును దాటేసి టాలీవుడ్‌లో ఒక సంచలనంగా నిలిచింది. పక్కా హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు మౌత్ టాక్ బాగా కలిసొచ్చింది. మొదటి రోజు 50 వేల టికెట్లు అమ్ముడవగా.. రెండో రోజు ఏకంగా 75 వేల టికెట్లు అమ్ముడ య్యాయి. ఇటీవలి కాలంలో టాలీవుడ్‌లో హారర్ సినిమాలు ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేక పోతున్నాయి. అలాంటి సమయంలో 'కిష్కిందపురి' మంచి కథ, కథనంతో ప్రేక్షకులకు కొత్త అనుభూ తిని ఇచ్చిందని చెప్పవచ్చు. సినిమా కథనంలో అనవసరమైన హంగులు లేకుండా అనుకున్న పాయింట్‌ను స్పష్టంగా తెరపై చూపించడంలో చిత్ర బృందం సక్సెస్ అయింది.

# ప్రముఖ దర్శకుడికి డాక్టరేట్ ప్రదానం



ప్రముఖ చిత్ర దర్శకుడు వెట్రిమారన్ గౌరవ డాక్టరేటు పొందారు. చెన్నైలోని ప్రముఖ యూనివర్సిటీ వేల్స్ ఇన్‌స్టిట్యూట్ తరపున ప్రదానం చేశారు. చెన్నైలోని పల్లవరంలో ఉన్న వేల్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ 15వ స్నాతకోత్సవం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. సినీ పరిశ్రమలో అద్భుత విజయం సాధించిన శ్రీ గోకులం గ్రూప్ వ్యవస్థాపకుడు ఛైర్మన్ ఎ.ఎం. గోపాలన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనేక చిత్రాలకు దర్శకత్వం వహించి జాతీయ అవార్డులు గెలుచుకున్న దర్శకుడు వెట్రి మారన్‌కు గౌరవ డాక్టరేట్‌లను వారు ప్రదానం చేశారు. వడచెన్నై, అసురన్, విడుదలై, ఆడుకాలమ్,కాక్క ముట్టై వంటి అవార్డ్ విన్నింగ్ చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. అనంతరం క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన క్రికెటర్ అశ్విన్‌కు కూడా గౌరవ డాక్టరేట్ అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 4,992 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేల్స్ ఎడ్యుకేషన్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రీతా గణేశ్, రిజిస్ట్రారర్ డాక్టర్.పి.శరవణన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్.ఎం.భాస్కరన్, అసోసియేట్ ఛాన్సలర్ డాక్టర్.ఎ.జ్యోతి మురుగల్, ప్రొఫెసర్లు, యూనివర్సిటీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. గతంలో ఇదే యూనివర్సిటీ నుంచి మెగా హీరో రామ్ చరణ్ కూడా గౌరవ డాక్టరేట్ పొందారు.

# సినిమాలు వదిలేసి జ్యోతిష్కురాలిగా మారిన హీరోయిన్.. 700 కోట్ల కంపెనీకి యజమాని..

సినీరంగంలో నటీనటుల అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. ఇండస్ట్రీలో స్టార్ డమ్ ఉన్న చాలా మంది హీరోయిన్లు వేరే రంగాన్ని సైతం ఎంచుకుంటున్నారు. నటన నుండి కొత్త రంగాన్ని ఎంచుకున్న అలాంటి నటి ఒకరు ఉన్నారు. ఒకప్పుడు టాప్ హీరోయిన్. ఇప్పుడు మాత్రం జ్యోతిష్యం చెబుతుంది. బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. అప్పట్లో ఆమె అందం, నటనకు ఫాలోయింగ్ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ పేరు తులిప్ జోషి. యష్ రాజ్ ఫిల్మ్స్ చిత్రం 'మేరే యార్ కి షాదీ' ద్వారా నటి తులిప్ సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె అభిమానుల మనస్సులలో ఆమెకు భిన్నమైన ఇమేజ్‌ను సృష్టించింది. ఆమె రాత్రికి రాత్రే స్టార్ అయ్యింది. కానీ కొన్ని సినిమాలు చేసిన తర్వాత, ఆమె బాలీవుడ్‌ను విడిచిపెట్టి నటనకు దూరంగా ఉంది. తులిప్ జోషికి స్కూల్ రోజుల నుంచే మోడలింగ్ ఆఫర్లు రావడం ప్రారంభించాయి. కానీ ఆమె గ్రాడ్యుయేషన్ తర్వాతే సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. తులిప్ జోషి మొదటి సినిమా 'మేరే యార్ కి షాదీ హై'. 2014లో, ఆమె సల్మాన్ ఖాన్ నటించిన 'జై హెూ' చిత్రంలో కనిపించింది. ఆ తర్వాత ఆమె సినిమాలకు దూరమయ్యింది. ప్రస్తుతం సినిమాలు వదిలేసి తులిప్ ఎంచుకున్న రంగం జ్యోతిష్యం. ఇప్పుడు ఆమె జ్యోతిష్కురాలిగా మారింది. అంతే కాదు, ఆమె తన భర్త కంపెనీని కూడా నిర్వహిస్తోంది. తులిప్ జోషి భారత సైన్యంలో కెప్టెన్‌గా ఉన్న వినోద్ నాయర్‌ను వివాహం చేసుకుంది. వినోద్ భారత సైన్యంలోని పంజాబ్ రెజిమెంట్‌లోని 19వ బెటాలియన్‌లో %జూ%గా ఉన్నారు. 1995 వరకు భారత సైన్యంలో పనిచేసిన తర్వాత వినోద్ నాయర్ సైన్యం నుండి రిటైర్ అయ్యి బిజినెస్ రంగంలో రాణిస్తున్నారు. ప్రస్తుతం అతడు కిమ్మాయ అనే కన్సల్టింగ్ కంపెనీని రన్ చేస్తున్నారు. ఇప్పుడు ఆ కంపెనీ విలువ రూ.700 కోట్లు.



## మృణాల్ ఠాకూర్ బ్యూటీ సీక్రెట్ ఇదే..! సోషల్ మీడియాలో రివీల్ చేసిన హీరోయిన్..!

'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్. అభినయంతో పాటు సహజ సౌందర్యంతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. చాలామంది బయటకు వచ్చిన సందర్భాల్లో మేకప్ లుక్‌లో కనిపిస్తుంటారు. కానీ, వారికి భిన్నంగా మృణాల్ మాత్రం నేచురల్‌గానే కనిపిస్తుంది. ఈ బ్యూటీ చర్మం ఎప్పుడూ కాంతివంతంగానే మెరుస్తూ ఉంటుంది. అయితే, తన బ్యూటీ సీక్రెట్‌ను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో మృణాల్ తాను రాత్రి పడుకునే ముందు ముఖానికి ఓ ఆయిల్‌ను అప్లయ్ చేసుకుంటానని చెప్పింది. ఆ ఆయిల్ వాడటాన్ని తన తల్లి సలహాతోనే ప్రారంభించానని చెప్పింది. అదే విషయాన్ని తల్లిని అడిగి మరింత వివరించాలన కోరింది. ఇంతకీ ఆ నూనే ఖరీదైన దేమీ కాదు. అందరూ వినియోగించే బాదం నూనే అని చెప్పింది. తన తల్లి సూచించిన ఈ చిట్కా తన చర్మానికి విశేషమైన కాంతిని ఇస్తుందని మృణాల్ చెప్పుకొచ్చింది. బాదం నూనెలో విటమిన్-ఈ, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఇతర ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది సహజ మాయిశ్చరైజర్‌లా పని చేస్తుంది. అంతేకాక, యాంటీ-ఏజింగ్ లక్షణాలు ఉండటం వల్ల చర్మం యువకంగా కనిపించడానికి తోడ్పడుతుంది. వయస్సు ప్రభావాలు తొందరగా కనిపించకుండా అడ్డుకుంటుంది. ఇక కళ్ల కింద కనిపించే నలుపు వలయాలు, చర్మం ఉబ్బినట్లు కనిపించే సమస్యలకు కూడా బాదం నూనె సమర్థంగా పని చేస్తుంది. ఆ భాగంలో మృదువుగా మసాజ్ చేయడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయని సౌందర్య నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. మృణాల్ ఖరీదైన కొనుగోలు చేయడం ఏమాత్రం నచ్చదట. ఖరీదైన బట్టలు కొనుగోలు చేసినా వాటితో ఎలాంటి ఉపయోగం లేకుండా దాచి ఉంచాల్సి వస్తుందని అభిప్రాయపడింది. ఇప్పటి వరకు తాను కొనుగోలు చేసిన ఖరీదైన డ్రెస్ రూ.2వేలు మాత్రమేనని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. స్టార్ హీరోయిన్ అయినా తక్కువ ధరల్లోనే డ్రెస్‌లు కొనుగోలు చేస్తానని చెప్పడంతో అందరూ షాక్ అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ మూవీ ఈవెంట్స్, ఇతర ఫంక్షన్లకు హాజరైన సందర్భంలోనే ఖరీదైన వస్త్రాలను ధరిస్తుండగా.. వాటిని రెంట్ తీసుకొని ధరిస్తుందట. భారీ ధర దుస్తులను కొనుగోలు చేయడం నచ్చదని.. బదులుగా ఆ డబ్బులను ఫుడ్, ప్రాపర్టీస్ కొనుగోలు చేసేందుకు ఖర్చు చేస్తానని చెప్పడం విశేషం. మృణాల్ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. మృణాల్ మరాఠి కుటుంబంలో పుట్టి పెరిగింది. 2012 ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కెరియర్ ప్రారంభంలో టీవీల్లో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులోకి 'సీతారామం'తో పరిచయమైంది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ సాధించడంతో ఒక్కసారిగా ఈ బ్యూటీ పేరు మారుమోగింది. అయితే, అవకాశాలు మాత్రం ఎక్కువగా రాలేదు. టాలీవుడ్‌లో మృణాల్ ఠాకూర్ నాని సరసన హాయ్ నాన్న, విజయ్ దేవరకొండ సరసన ఫ్యామిలీ స్టర్ సినిమాల్లో నటించింది. ప్రభాస్ కల్కి 2898 ఏడీ చిత్రంలో చిన్న పాత్రలో మెరిసింది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,